JESUS REDEEMS MINISTRIES

# యవ్వనస్తుల ప్రపంచం


అక్టోబర్ 2023

యుద్ధరంగమందు నిలబడిన నీవు! నిశ్చలంగా నిలబడకూడదు! ఆలస్యం చేయకూడదు!

# ధైరముతో పరిగెత్తు!



ప్రత్యేక సందేశము



# ధైర్యము!!

ప్రియమైన యవ్వహృదయములకు ప్రియమైన శుభములు!

Hungary దేశములో సైన్యములో sargentగ పనిచేసిన వ్యక్తే Karoly Takacs. చాలా సమర్థవంతంగా తుపాకి కాల్చే సామర్థ్యం కలిగినవాడు. తుపాకి కాల్చే పోటీలో కలుసుకొని సాధించవలెనని తలంచుకొన్నవాడు. కాని ఆ Hungary ప్రభుత్వం Army Sargent హోదాలో ఉండేవారు ఒలింపిక్లో కలుసుకొనుటకు నిషేధం విధించింది. కాని 1936లో ఆయనవల్ల ఒలింపిక్లో కలుసుకొనుటకు కుదరలేదు. అందువల్ల మానసిక కృంగిపోయారు. కొద్ది రోజులలోనే ప్రభుత్వముద్వారా ఆ ఆటంకం నివారించబడింది. కాబట్టి ఎలాగైన ఒలింపిక్లో కలుసుకొని విజయమును పొందుకొనుటకు కఠిణముగా సాధన చేశాడు.



తరువాత అనుకోనివిధంగా 1938లో ఆయనయొక్క కుడిచేతి వ్రేళ్లు మందుపాత్ర పేలినందువల్ల దెబ్బతిని, జీవితములో చాలా Karoly Takacs మిక్కిలి కృంగిపోయారు. తరువాత కఠిణముగా ప్రయత్నము చేసి తెగించి సాధనచేసి, తనయొక్క ఎడమ చేతితో తుపాకి కాల్చుటకు ప్రారంభించారు. 1940లో ఒలింపిక్లో ఎలాగైన కలుసుకొని విజయము సాధించి Gold Medal తీసుకోవాలి అన్న కలతో ఉన్నారు. కాని రెండవ ప్రపంచ యుద్ధకారణ ముచేత 1940 మరియు 1944 ఒలింపిక్ రద్దు చేయబడింది. జీవితములో మరల కృంగిపోయారు. 1948లో జరిగిన ఒలింపిక్లో, మీకన్న సామర్థ్యము కలిగినవారితో గొప్ప పోటీదారులతో పోటిచేసి ఎలా విజయము పొందుకొనబోవుచున్నారు అని అందరు అడిగినప్పుడు, తన విజయ ప్రయాణములో తెగించి ముందుకు వెళ్లారు కరోలీ. ముగింపులో బంగారుపథకమును సాధించి చరిత్ర సృష్టించారు.

**ఇప్పటి పరిస్థితులలో నిషేధం అనునది అత్యావసరంగా మారింది.**

- అన్ని అడ్డంకులను దాటి, తెగించి పరిగెత్తినట్లయితేనే తాను సాధనచేసి చరిత్ర సృష్టించుటకవుతుంది.
- నిశ్చలంగా నిలబడినకూడా, సంకోచంతో నిలబడినకూడా విజయమును స్వతంత్రించుకొనలేము.
- తెగించి పరిగెత్తే అందరు కరోలీ వలె విజయమును పొందుకొననవుతుంది.

**యవ్వనుడా ఉజ్జీవ పందెములో నీవు నిశ్చలంగా నిలబడకూడదు: ఆలస్యము చేయకూడదు.**

కారణము శత్రువు మనకన్న వేగముగా ఉజ్జీవమునకు వ్యతిరేకముగా దేశములో చాలా కీడైనపనులను చేయుచున్నాడు.

కాబట్టి,

**అభిషేకమును పొందుకొనిన నీవు,**

**ఆహ్వానమును పొందుకొనిన నీవు,**

**దేశమును స్వతంత్రించుకొనుటకు తెగించి పరిగెత్తు;**

**ఇంకా పరిగెత్తు; నిన్ను ఆడ్డుపరచుటకు ఎవరు లేరు!!**



క్రీస్తు పరిచర్యలో
అవినాష్

ఆలోచనలో గొప్పవారు!

# ఫిలిష్తీయులు అధిగమించుట...



పరిశుద్ధగ్రంథములో ఇశ్రాయేలు ప్రజలకు యుద్ధములు పోరాటములు వచ్చినప్పుడు, వారికొరకు ప్రభువు అమలుచేసిన యుక్తులనుగురించి ఈ "ఆలోచనలో గొప్పవారు" అనే శీర్షికలో మనము చదువుచువచ్చుచున్నాము. ఆ వరుసలో ఈ నెల మనము చూడబోయే భాగము 'ఇశ్రాయేలంతటిమీద బాధ్యతలు స్వీకరించినవెంటనే దావీదు ఎదుర్కొనిన మొదటి యుద్ధము'.


బాగాబలముకలిగినటువంటి సైన్యాధిపతియైనటువంటి సమ్సోను మరియు 40 సంవత్సరాలుగా ఏలిన సౌలు వంటి ఎంతో బలముగలవారివల్ల సంపూర్తిగా నిర్మూలముచేయలేనటువంటి ఫిలిష్తీయులను, సమస్త ఇశ్రాయేలీయులమీద రాజుగా బాధ్యతలు స్వీకరించి కొద్ది రోజులే అయిన క్రొత్త రాజయినటువంటి దావీదు గెలిచిన సంఘటనే ఇది.

అవును! దావీదు రాజుకు వ్యతిరేకముగా ఫిలిష్తీయ సైనికులు రెఫాయీము లోయలో వచ్చి దండుదిగినారు (1 దినవృత్తాంతములు 14:9). అప్పుడు దావీదు ఈ విషయమును గురించి దేవునివద్ద విచారించినప్పుడు. "ఫిలిష్తీయులమీదికి నేను పోయినయెడల నీవు వారిని నాచేతికి అప్పగించుదువా? అని దావీదు దేవునియొద్ద విచారణచేయగా యెహోవా—పొమ్ము, నేను వారిని నీ చేతికి అప్పగించెదనని సెలవిచ్చెను." (1 దినవృత్తాంతములు. 14:10).

దేవునియొక్క మాటకు లోబడి దావీదు ఫిలిష్తీయులతో యుద్ధముచేసి వారిని తరిమికొట్టాడు. జలప్రవాహములు పొర్లిపారునట్లు, దేవుడు దావీదు చేతిలో వాని శత్రువులను నిలువకుండా నాశనముచేసెను (1 దినవృత్తాంతములు. 14:11) కాని వారు సంపూర్తిగా నిర్మూలయము చేయబడకుండునట్లు పారిపోయారు. కొద్ది రోజులకు తరువాత అదే ఫిలిష్తీయ లోయలో వచ్చి దిగినారు. అప్పుడు దావీదు మరల దేవునివద్దకు వెళ్లి విచారించినప్పుడు దేవుడు, ఫిలిష్తీయులను సంపూర్తిగా నాశనముచేయుటకు కొన్ని యుక్తులను దావీదు నేర్పించారు. అదేమిటంటే "…. నీవు వారిని తరుము కొనిపోక వారిని తప్పించుకొని చుట్టు తిరిగి కంబళిచెట్లకు ఎదురుగా నిలిచి కంబళిచెట్ల కొనలయందు కాళ్లచప్పుడు నీకు వినబడునప్పుడు వారితో యుద్ధము కలుపుటకై బయలుదేరి వారిమీద పడుము; ఆ చప్పుడు వినబడునప్పుడు ఫిలిష్తీయుల దండును హతము చేయుటకై దేవుడు నీకు ముందుగా బయలువెళ్లియున్నాడని తెలిసికొనుమని సెలవిచ్చెను." (1 దినవృత్తాంతములు. 14:14,15).

ఈ దేవుడు దావీదుకు ఒక సూచనను ఇస్తున్నాడు. అదేమనగా కంబళిచెట్ల కొనలయందు కాళ్లచప్పుడు వింటావు, అదే నీవు యుద్ధమునకు వెళ్లవలెననుటకు సూచన, అంతవరకు ఓపికతో సూచనకొరకు వేచియుండుము అని చెప్పారు. ఈ కంబళిచెట్ల ఆకులలో శబ్దముగురించి పరిశుద్ధగ్రంథ శాస్త్రవేత్తలు చెప్పునప్పుడు, దావీదుకు ముందుగా వెళ్లి ఫిలిష్తీయులను సంహరించుటకు దేవుడు పంపినతమయొక్క దూతల సేనలయొక్క శబ్దము అని చెప్పుచున్నారు. ఆ దూతల సేనలయొక్క శబ్దము విమానసైన్యమువలె కంబళిచెట్లకు పైగా దాటుకొని వెళ్లునప్పుడు ఏర్పడిన శబ్దమే అది. ఇలా దావీదు దేవుడు తనకు నేర్పించినట్లుగనే అన్నింటిని చేసినప్పుడు, ఫిలిష్తీయులను మొత్తం సైన్యమును తరిమికొట్టుటకు సహాయముచేశారు.

కాబట్టి దావీదు కీర్తి ఇశ్రాయేలీయుల ప్రదేశములందంతట ప్రసిద్ధియాయెను; యెహోవా అతని భయము అన్యజనులకందరికి కలుగజేసెను. (1 దినవృత్తాంతములు. 14:17).



# ఆత్మహత్యకు ప్రయత్నించిన ఎజాస్ను వెదకి వచ్చిన యేసు!

ఇస్లాం మతములో పుట్టి పెంచబడి, అందులో మిక్కిలి భక్తి వైరాక్యముతో, తనయొక్క దైవమును కలవాలి అన్న ప్రయత్నములో ఓటమిపాలై, ఆత్మహత్యవైపుకు వెళ్ళిన సహోదరుడిని నిజమైన దేవుడైనటువంటి యేసు ముట్టి, రక్షించి ఆయనకు సాక్షిగా నిలువబెట్టుటను గురించి ఆయనయొద్దనే అడుగుదుము రండి.

## మీయొక్క చిన్ననాటి గురించి మరియు కుటుంబమును గురించి చెప్పండి?

నా పేరు మొహమ్మద్ ఎజాస్. నేను తిరునల్వేలి జిల్లా, తెన్కాసిలో పుట్టిపెరిగాను. నేను ఒక



సాంప్రదాయబద్ధమైన (orthodox) ఇస్లామియ కుటుంబములో పుట్టాను. నాయొక్క 5వ వయస్సులో నాన్నగారు మరణించారు. దాని తరువాత, నా యొక్క తాతా గొప్ప ధనిక కుటుంబమునకు చెందినవాడు కావడంవల్ల వారితో కూడ కలిసి జీవించుచువచ్చాము. నేను 12 వయస్సులోనే అరబిక్ వ్రాయుటకు, చదువుటకు నేర్చుకున్నాను. ఖురాన్ 7, 8 సార్లు చదివి ముగించాను. చిన్నవయస్సులో నా యొక్క మతమును గురించి భక్తి వైరాక్యముతో ఉండే వాడిని. ఖురాన్ ఏమి చెబుతుందో దానినే అవలంబించేవాడిని. ప్రతిరోజు 5 పూట్ల పాఠశాలలో ప్రార్థనకోసం వెళ్లేవాడిని. ఉదయమున 3:30 గంటలకంతా లేచిన నేను ప్రార్థనచేసి ముగించి, “ఎందుకు ఈరోజు ప్రార్థనకు రాలేదు అని ఇంటింటికి వెళ్ళి తలుపు తట్టి అడిగేవాడిని. ఇలా నా దేవునిమీద అధిక భక్తితో ఉండేవాడిని.

## చిన్న వయసులో క్రైస్తవ్యమును గురించి మీ అభిప్రాయమేమి?

అల్లా తప్ప వేరే ఎవరు లేదు, మిగతా అందరు దేవుళ్ళు మూర్ఖులు అని చెప్పేవాడిని. క్రైస్తవులను చూస్తేనే నాకు నచ్చదు. క్రైస్తవ్యంలో పరిశుద్ధత అని చెప్పులాగున ఇస్లాములో ఈమాన్ పద్ధతిని మేము



అనుసరించేవారము. (ఈమాన్ అంటే – తలమీద టొప్పి ఉంచుకొనుట, గడ్డమును పెంచుట, మధ్యపానమును సేవించరు, పాదముల జాయింటువరకు ప్యాంటు ధరించుట) దీనినంతా

నేను చిన్ననాటినుండే అనుసరించేవాడిని. యేసుని గురించి ఏమి తెలియదు, కాని పాఠశాల చదువుచున్నప్పుడే క్రైస్తవులయొద్ద వాదన చేయడం, యేసును తగ్గించి మాట్లాడుట వంటి పనులను చేయుచు వచ్చాను.

**సరి.... మీయొక్క దైవము మీద మిక్కిలి ప్రేమ కలిగ్యున్నారు... మీ యొక్క దైవము మీరు అడిగిన అన్నింటిని ఇచ్చారా?**

2004వ స్పంవత్సరము నాయొక్క తాతా మరణించారు. దాని తరువాత మా కుటుంబములో కొన్ని సమస్యలవలన మేము తెన్కాసినుండి తిరునల్వేలికి వచ్చాము. దాని తరువాత మా యొక్క కుటుంబము చాలా కష్టపడుటకు ప్రారంభించింది. నాలో, తండ్రిలేదు అనే తగ్గింపు మనస్తత్వము వచ్చుటకు ప్రారంభమయ్యింది. అప్పుడు ఒకరోజు, నా హృదయములో ఎలాగైన అల్లాను కలిసి తీరాలి లేదా అల్లావద్దకే నేను వళ్లాలి అన్ని నిశ్చయించుకుని, ఒక రోజుకి 5 సార్లు ప్రార్థించే నేను 30 సార్లు ప్రార్థించాను. ఉదయమున లేచినప్పటినుండి రాత్రి నిద్రచేసేవరకు ఎప్పుడు ఎల్లప్పుడు ప్రార్థనలో నేను ఉండేవాడిని. నా బంధువులొకాయన 'ఎందుకు నీవు పిచ్చి పట్టినవాడివలె నడుచుకొనుచున్నావు' అని అడిగేవారు. నాకు అల్లామీద అంత ప్రేమ.

**సరి..... అల్లాను అంతగా ప్రేమించి 30 సార్లు ప్రార్థించారు.... అల్లా మిమ్ములను కలుసుకొన్నారా? మీ సమస్యను ముగించారా?**



చెప్తాను, 3 రోజులు ఇలా 30 సార్లు ప్రార్థించిన తరువాత ఏమి జరగలేదు అన్నందువల్ల నాలో ఒక శూన్యమైన మనస్సు వచ్చుటకు ప్రారంభించింది. దీనివల్ల, నేను నేరుగా అల్లావద్దకే వెళ్ళిపోదాము అని చెప్పి, 2005వ సంవత్సరము జనవరి 2వ తేది ఆత్మహత్య చేయుటకు ప్రయత్నించి, తిరునల్వేలిలో నిర్మానుష్యమైన ప్రదేశములో ఒక చెట్టుక్రిందకు వెళ్లి కూర్చున్నాను. తండ్రి లేనందువలన నన్ను చూసుకొనుటకు ఎవరు లేరు, నా జీవితమే ముగియపోవుచున్నదే అని దాదాపు 4 మొదలుకొని 5 గంటలవరకు మిక్కిలి బాధపడి ఏడ్చాను. అకస్మాత్తుగా ఆ చెట్టుని తిరిగి చూచినప్పుడు, అందులో "మీ దుఃఖము సంతోషముగా మారును" అని ఒక వాక్యము వ్రాయబడియున్నది. ఆ వాక్యమును చూసిన తరువాత మరల ఏడ్చుచున్నాను. ఆ వాక్యమును నేను ఒక్కసారే చూసాను, ఆ వాక్యము నాతో మాట్లాడుటకు ప్రారంభించింది. "నా కుమారుడా, నీవు ఇంటికి వెళ్లు" అని మరల



మరల ఒక శబ్దము నాతో మాట్లాడుటకు ప్రారంభించింది. సరే అని ఇంటికి వచ్చి బాగ నిద్రపోయాను.

**సరే, ఆ శబ్దమును విని ఆత్మహత్య ఉద్దేశమును వదిలేసి ఇంటికి వెళ్ళి బాగ నిద్రపోయారు... ఆ శబ్దము ఎవరిది అని తెలుసుకున్నారా?**

అవును! ఎవరు లేని గదిలో నేను మాత్రము నిద్రపోవుచున్నప్పుడు, ఒక గొప్ప తేజస్సు నా గదిని నింపింది. నేను కన్నులు తెరచి చూసినప్పుడు, నా దగ్గర ఒకరు నిలబడియుండుటను చూసాను. ఇతనే 'యేసు' అని హృదయములో ఒక శబ్దము ధ్వనిస్తూనే ఉన్నది. ఆ గదిలో యేసు నా దగ్గర నిలబడుటను చూసి నేను ఆశ్చర్యపడ్డాను. యేసుని చూసినవెంటనే నాకు తెలియకుండానే పాపమును ఒప్పుకొనుటకు ప్రారంభించాను. మాకు పాపమును ఒప్పుకునే అలవాటు ఎంతమాత్రము లేదు. పాప ఒప్పుకోలు అంటే ఏమిటని తెలియని నేను 1:30 గంటల సమయము నేను అంతవరకు చేసిన, ఎవరికి తెలియని, నా హృదయ చీకటిగదిలో ఉన్న పాపములను పూర్తిగా ఒప్పుకొని నిద్రపోయాను. 'నేను ఎందుకు యేసుని చూడాలి? నేను అల్లానే, మొహమ్మద్ నబీనో కదా చూడాలి అని కోరుకున్నాను' అని నాలో పెద్ద ప్రశ్న లేచింది. ఈ తలంపు మనస్సులో పెరిగెడుతూనే ఉనింది. అప్పుడు నేను ఇంటిలో టి.వీ చూస్తున్నప్పుడు ఒక సేవకుడు "ప్రభువు ప్రియమైనవాడు" అన్న శీర్షికలో మాట్లాడుతున్నారు.

### 'యేసు ఎందుకు నన్ను కలవాలి' అన్న మీ ప్రశ్నకు సమాధనము దొరికిందా?

నా జీవితములోనే దేవుడు ప్రియమైనవాడు అని అప్పుడే విన్నాను. యేసు ప్రియమైనవాడు అని విన్నవెంటనే నేను ఆయనని మరల చూడాలి అన్న తలంపు వచ్చింది. కాని నేను యేసుని అవమానించినవాడు, యేసుని కేవలముగా తిట్టినవాడిని, ఆయన నన్ను ప్రేమిస్తారా అని ఆలోచించుటకు ప్రారంచాను. ఆ రోజు రాత్రి యేసుని మరల ముఖాముఖిగా చూసాను. ఆయన నాతో ప్రేమగా మాట్లాడారు. నా తండ్రిలేనందువలన తండ్రి-బిడ్డ సంబంధము ఎలా ఉంటుంది అని తెలియదు. దానిని యేసు నాకు అందించి, తండ్రి-బిడ్డ సంబంధము పెరుగుటకు ప్రారంభించింది. దీనిని ఎలా అమ్మకు ఎలా అర్థం అయ్యేట్లుచేయడం తెలియలేదు అన్నప్పుడు, పాళయంకోటలో ఒక క్రైస్తవకూడిక జరుగుచున్నట్లుగా విని, 'అక్కడ ఏమి జరుగుచున్నది అని చూచి వస్తాను' అని చెప్పాను. అక్కడంతా వెళ్లకూడదు అని చెప్పారు. చాలా పట్టుబట్టి అడగడము ద్వారా, నేను కూడ నీతో వస్తాను అని చెప్పి, నేను మా అమ్మగారు ఎవరికి తెలియకుండా ఆ మండపములో చివరిగా వెళ్లి కూర్చున్నాము. కూర్చున్న వెంటనే, ఆ సేవకుడు, దేవుడు ఒక ముస్లీమ్ కుటుంబమును తీసుకొనివచ్చియున్నారు. ఆ యవ్వనస్థుడిని దేవుడు తెలిసికొనియున్నారు. "వేరే తోటలో ఉన్న చెట్టును తీసి ఎత్తుకొని,



తనయొక్క తోటలో నాటి అది పెద్ద తోటగామారి, తోటయై దేవునికొరకు ఫలించి పండ్లను అందజేస్తుంది" అని చెప్పారు. ఇలాగంత మాట్లాడుటను నేను వినుటయో, చూచుటయో లేదు. నేను ఆత్మహత్య చేసుకొనుటకు వెళ్ళినప్పుడు నన్ను కాపాడిన యేసును ఇతను ప్రసంగించుచున్నాడు అని అప్పుడు అర్థమయ్యింది. ఆయన నిజముగానే ప్రాణాలతో ఉన్నాడు అనునది అర్థంచేసుకున్నాను.

### సూపర్... యేసు తెలుసుకున్నారు... యేసుని సొంత రక్షకునిగా అంగీకరించారా?

యేసుని తెలుసుకున్న తరువాత గ్రంథమును తీసుకొని చదువుటకు ప్రారంభించాను. నేను ఆరోజు చెట్టువద్ద చూసిన ఆ వాక్యము యోహాను 16:20లో ఉన్నింది. గ్రంథమును ఎలా చదవాలి అని ఆయనే చదివి నేర్పించారు.



యేసుని ఇంకా ఎక్కువగా ప్రేమించుటకు ప్రారంభించాను. గ్రంథమును చదువగా చదువగా, నా యొక్క మనస్తత్వములు (గర్వము, ఎవరిని మతించని తత్వము, రాతిహృదయము) మారుటకు ప్రారంభించింది. దీనిని చూసిన తరువాత మా అమ్మగారు 2 వారములలో యేసుని అంగీకరించారు. నా అవ్వ గారు 4 నాలుగు సంవత్సరాల తరువాత రక్షింపబడి, వారియొక్క 79వ వయస్సులో మునిగే బాప్తిస్మము పొందుకొన్నారు. నా తాతగారుకూడ, అక్కగారుకూడ 5 సంవత్సరములో రక్షింపబడ్డారు. ఈ రోజు మా మొత్తము కుటుంబము రక్షింపబది సాక్షిగా జీవించుచువచ్చుచున్నాము.

### రక్షింపబడిన తరువాత మీ జీవితములో ఎలాంటి సమస్యలను ఎలా ఎదుర్కొన్నారు?

నేను రక్షణ పొందిన తరువాత ముస్లీం కళాశాలలో Software Engineering చదువుకొనుటకు నాకు స్థలము దొరికి చదువుకొనుటకు ప్రారంభించాను. అక్కడ పాఠశాల ద్వారమునకు వెళ్లుటను తప్పించుకొనుచు వచ్చాను. దీనిని చూసిన Professor ఒకరోజు నా వద్ద 'ఏజాస్ ఎందుకు ప్రార్థనకు రావడంలేదు, ఏదైనా ఆలయమునకు వెళ్లుచున్నావా? లేదా ఏదైనా క్రైస్తవ బిడ్డను ప్రేమించుచున్నావా' అని అడిగారు. అందుకు నేను, 'ప్రతిరోజు పాఠశాల ద్వారముదగ్గరకు వచ్చుచున్నాను, మీరు చూడటములేదా?' అని అడిగాను, పరిశుద్ధాత్ముడు "నీవు నాకు సాక్షిగా నిలబడలేవా? అనుటను విన్నాను. దీనిని చెప్పి ముగించినవెంటనే, పరిశుద్ధాత్ముడు



“నీవు నాకు సాక్షిగా నిలబడలేవా? నీవు విన్నదంతటిని నేను ఇచ్చినదేకదా” అని అడిగారు. నా హృదయము విరిగిపోయింది. వెంటనే Pofessorను  పిలిచి, I am sorry, నేను ముస్లీం కాదు నేను ఒక క్రైస్తవుడిని, నేను ఇప్పుడు ప్రార్థనకు వెళ్లుటలేదు, ఆలయమునకే వెళ్లుచున్నాను అని చెప్పాను. ఒక గంటసేపు నాకు ఆయనకు వాదన జరిగింది. చివరిగా నీవు ఈ కళాశాలలో చదివినట్లయితే, అందరిని చెడిపేస్తావు, కాబట్టి నీవు ఈ కళాశాలలో చదవకూడదు, అని వేరే కళాశాలలో నిన్ను చేర్పిస్తాము అని చెప్పారు.

తరువాత కొద్ది సేపటి తరువాత, నీవు ఎవరివద్ద క్రైస్తవుడిని అన్ని చెప్పనట్లయితే,  తదుపరి ఈ కళాశాలలో చదువచ్చును అని చెప్పారు. నేను కూడ చెప్పను అని చెప్పాను. ఎప్పుడైతే చెప్పను అని చెప్పానో, ఆనాటినుండి అందరివద్ద, “నేను యేసుని చూసాను, యేసు ప్రాణముతో ఉన్నారు” అని చెప్పుటకు ప్రారంభించాను. యేసుని గూర్చి నేను ఎక్కువగా చెప్పుటకు తెలియదు. కాని పరిశుద్ధాత్ముడు జ్ఞానముతో నన్ను మాట్లాడించాడు. నేను యేసుని అంగీకరించినందువలన, చాలా సమస్యలను ఎదుర్కొన్నాను. చాలా మంది నన్ను కొట్టాలి, నన్ను మార్చాలి అని ప్రయత్నించారు. కాని యేసు ఎవరి వద్దను నన్ను అప్పగించలేదు.



**వినేటప్పుడు సంతోషముగా ఉన్నది... సరి ఇప్పుడు మీరు ఇంకో జీవితమును అనుగ్రహించిన యేసుకొరకు ఏమి చేయుచున్నారు?**

నేను ఒక వ్యాపారవేత్తను. ఇండియా మరియు విదేశాలలో Business చేస్తూనే పార్ట్ టైమ్గా పరిచర్య చేస్తున్నాను. సంఘలు, కళాశాలలు, యవ్వనస్థుల కుడికలు, క్రైస్తవ సంస్థలు ఇంకా కొన్ని స్థలములలో నాయొక్క సాక్ష్యమును ప్రభువు నామము మహిమకొరకు పంచుకొనుచు వచ్చుచున్నాను. ఇంకా ఇస్లామీయుల మధ్యలో పరిచర్య చేసి, వారిని జీవముకలిగిన దేవుడైన యేసువద్దకు నడిపించుటకు ఉత్సుకత తెలియజేసేవారికి శిక్షణ ఇచ్చుచువచ్చుచున్నాను. అదిమాత్రముకాకుండా Youtube ద్వారాను యేసుని తెలియజేయుచువచ్చుచున్నాను.

**మీ యొక్క వివాహజీవితమును గురించి చెప్పండి?**

నేను 2014వ సంవత్సరము జూన్ నెల ప్రసన్నను క్రైస్తవ పద్ధతిలో వివాహము చేసుకొన్నాను. వారు యేసుని తెలియని



కుటుంబమునుండి రక్షింపబడినవారు. నాకు 8 వయస్సులో ఇవా నటాషా అన్న కుమార్తె 4½ వయస్సులో కాదోష్ లారై కుమారుడు ఉన్నారు. నా భార్య నాతో వ్యాపారములోను పరిచర్యలోను సహచారిగా ఉన్నారు.

**ప్రియమైన యవ్వనస్థులారా! వంశపారంపర్య క్రైస్తవులు అని గర్వించే అనేకులు ఈ రోజు యేసును ప్రకటించుటకు ధైర్యము, వైరాక్యములేకుండా ఉంటే, ఇస్లాము కుటుంబములో జన్మించి, నిజమైన దేవుడైనటువంటి యేసుని కనుగొని, రక్షింపబడిన సహో. మొహమ్మద్ ఎజాస్ ఎటువంటి బయములేకుండ ధైర్యముతో యేసుని ప్రసంగించుట మనకంత ప్రేరణగా లేదా? నీకొరకు నాకొరకు సిలువలో తన ప్రాణమునే త్యాగముగా ఇచ్చిన యేసుని ప్రకటించుటకు ధైర్యముతో పరిగెత్తుటకు నీవు సిద్ధమా?**



# నూతన ప్రారంభమును ప్రారంభించండి...

Heart Beat



నేను 10వ తరగతి ముగించేటప్పుడు మా ఊరికి దగ్గరిలో నివసించిన, క్రైస్తవులు కాని ఒకరిని ఇష్టపడుటకు ప్రారంభించాను. నాయొక్క Engineering చదువును ముగించి నేను ఉద్యోగము చేసే వరకు ఆ ప్రేమ కొనసాగింది. తరువాత నా కన్నవారికి ఇంట్లో తెలిసి అయిష్టం తెలియజేసారు. నన్ను బాగా కొట్టి కష్టపెట్టారు. ఆయన నన్ను బాగా ఇష్టపడ్డారు. చివరి వరకు చూసుకుంటాను అని చెప్పారు. కాబట్టి ఆయనకొరకు అన్నింటిని సహించాను. కాని కొన్ని నెలలకు ముందు ఆయనే నా వద్దకువచ్చి, నేను వేరే అమ్మాయిని వివాహము చేసుకొనునట్లు నా యొక్క తల్లిదండ్రలు బలవంతపెట్టుచున్నారు అని, తనయొక్క పెళ్ళి Cardను చేతిలో పెట్టి చెప్పారు. నా వల్ల ఈ మాటను అంగీకరించుటకు కాలేదు. నా హృదయము కృంగిపోయింది. నా వల్ల ఒక్క పని కూడ చేయలేకుండ పోయింది. అందువల్ల నా ఉద్యోగమును Resign చేసేసాను. నేను ప్రతిరోజు కృంగిపోవుచున్నాను. ఈ వేదననుండి బయటికి వచ్చేదానికి ముందుగానే, మా ఇంట్లో నాకు వరుడిని వెదకుటకు ప్రారంభించారు. నా ప్రేమ ఇంట్లో తెలిసికూడ, వచ్చే సంబంధాలు అన్ని దూరమై పోవుచున్నవి. నా వల్ల నా తల్లిదండ్రులకు మిక్కిలి అవమానము దుఃఖము ఏర్పడింది. నా పాపమునకు ఏమి పరిహారము చేసేది అని తెలియలేదు. జీవితము కూడ నచ్చలేదు. నాకు సహాయము చేయండి! Please! – మలర్ ఏంజల్, తిరుప్పూర్.

ప్రియమైన సహోదరి మలర్! మీ ఉత్తరమును చదువుటకు వేదనకరముగాను, కన్నీరుగాను ఉన్నది. ఒక వైపు ప్రేమించినవ్యక్తి చేసిన నమ్మక ద్రోహములో పెద్ద ఏమార్పు, మరోవైపు మీవల్ల మీ తల్లిదండ్రులకు పెద్ద అవమానము, బాధ వచ్చేసింది అన్న చింత.

మలర్! మనము ప్రేమించిన వ్యక్తి మనలను వదిలి వెళ్లుట వేదనతో కూడినది. ఇంక నమ్మక ద్రోహము చేయునప్పుడు మానసికవేదన, మానసిక ఆందోళన కలుగుతుంది.

మలర్! మీరు ఈ దుఃఖములోను, వేదనలోను, నశించి, కృంగిపోయి మీ జీవితమును స్తంభింపజేయవచ్చును. లేదా ఈ వేదనను అనే బురదగుంటనుండి బయటకు వచ్చి, మీ జీవితమును పునరుద్ధరింపజేసుకొని, ఒక క్రొత్త ప్రారంభమును ప్రారంభించనవుతుంది. మీరు అనుకుంటే మరలా లేవనవుతుంది.

ఒక తప్పుడు నిర్ణయం మీ జీవితము అనే పడవను ఒడ్డుకు చేరుటకు అడ్డుపడింది. పడవ ఒడ్డును తట్టింది అనుటకొరకు ప్రయాణమే చేయలేము అన్న నిర్ణయము వచ్చేయకూడదు.

మలర్, మీరు తీసుకొనే కొన్నిసరైన నిర్ణయాలు, ప్రణాళికలు మీయొక్క క్రొత్త ప్రయాణమును ప్రారంభించుటకు సహాయకరముగా ఉంటుంది. ముందుగా నేను ఈ పరిస్థితిలో నుండి లేవవలెను అని మనస్సులో ఒక స్పష్టమైన నిర్ణయము తీసుకొనవలెను.




ఆ నిర్ణయమును సాధించుటకు, నిరంతరం అందులో ధృఢంగా నిలబడే కొన్ని ప్రణాళికలు చేయుటకు కొనసాగించవలెను.



కోల్పోవుట అనే వేదననుండి బయటికి వచ్చుటకు మీయొక్క హృదయము వేరొక విషయములో దృష్టిసారించాలి. మీరు సుమారు ఉండే ప్రతినిమిషము పాత జ్ఞాపకాలు తలంపుకు వస్తాయి. కాబట్టి మీరు చేసిన అదే ఉద్యోమునకు దరఖాస్తు చేసుకొని అందులో Join అయ్యి మిమ్ములను busyగ ఉంచుకొనవలెను.



ఇంకా పాత జ్ఞాపకాలను గుర్తుచేసే వస్తువులు లేఖలు, ఈ-మైల్, SMS, Gifts, కొన్ని స్థలాలు వంటివి చూచుటకో, చదువుటకో ప్రయత్నించవద్దు.



పాతవాటిని మరిచిపోవుట కఠినము. కాని ఆ ఆలోచనను తప్పించుటకు క్రొత్త విషయములలో మీ హృదయమును పాలుపంచుకొనేటట్లు చేయుట మంచిది.



ఓపికతో వేచియుండుటకు ప్రయత్నించండి. ఒక వరుడు కూడ కుదరలేదు, Cancel అయిపోయింది అని మనసు తొట్రిల్లి, కృంగిపోనే కూడదు.




మీయొక్క సంబంధమును దేవునితో మరలా పునరుద్ధరించుటకు ప్రయత్నించండి. యేసుని వదిలి దూరము వెళ్లిన మీరు, ఇప్పుడు ఆయన వైపు వచ్చునప్పుడు, ఆయన మీయొక్క ఓటమిని మార్చి క్రొత్త ప్రారంభమును అనుగ్రహించుటకు అవుతుంది. ఆ ప్రారంభములో విజయముతో పరిగెత్తుటకు అవుతుంది.



ఆదివారము మాత్రము week endలో మీ వల్ల అయిన పరిచర్యను చేయవచ్చునే. Tract ministry, గ్రామ పరిచర్య, children ministry వంటి కార్యకలాపాలలో మీరు పాలుపంచుకొనునప్పుడు, మీ యొక్క హృదయములో ఒక నూతన సంతోషము అంతులేని నమ్మకమును కలుగుతుంది.

జెఫన్యా 3:19వ ప్రకారము, ఏ స్థలమందు సిగ్గుపడి అవమానముతో నిలబడియున్నావో, అదే స్థలమందు ప్రభువు మరియొక తలను పైకెత్తి, మరియొక కన్నవారికి మిమ్ములను ఆశీర్వాదముగా మార్చును. మరియొక క్రొత్త ప్రారంభమును ప్రారంభించుటకు మీరు ధైర్యముతో పరిగెత్తండి!!



# ధైర్యముతో పరిగెత్తు!

ముంబయ్ మహానగరమే ఎదురుచూడని పద్ధతిలో నవంబరు 26, 2008 వ నాడు సాయంత్రము ఉగ్రవాదుల తాకిడి ప్రారంభమయ్యింది. ముంబయ్ చత్రపతి శివాజి రైలు స్టేషనులో వేస్తారమైన సామాన్య ప్రజలు వేచియుండినప్పుడు, కొంచెం కూడ ఎదురుచూడని విధంగా వాలి మీద తుపాకి బుల్లెట్లు దూసుకొళ్ళింది. కొంచెం కూడ కనికరములేకుండా గుడ్డిగా కాల్చుటలో సుమారు 58 మంది బలియయ్యారు. వందకు పైబడినవారు తీవ్రంగా గాయపడ్డారు. దీని తరువాత కొద్ది గంటలలోనే ముంబయ్ నారిమన్ ఇల్లు, లెబర్ట్ కామా జనరల్ హాస్పిటల్ అని ముంబయిలో కొన్ని స్థలములలో తీవ్రవాదులయొక్క కొనసాగింపు తాకిడి జరిగింది.

ఇందుకు కొనసాగింపుగా ముంబయిలో ప్రసిద్ధిగాంచిన తాజ్ హోటల్ లో జరిగిన తాకిడిలో అక్కడున్న అనేకులు చంపబడ్డారు 300కు పైబడిన విదేశీయులను ఉగ్రవాదులు బందీలుగా పట్టుకొన్నారు. 3 రోజులు జరిగిన ఈ ఉగ్రవాద తాకిడిలో వందకు పైబడినవారు బలియయ్యారు. ఈ ఉగ్రవాద తాకిడినుండి ప్రజలను కాపాడుటకు, బందీలను విడిపించుటకు, మన రక్షణ శాఖ అధికారులు, యుద్ధ సైనికులు, జాతీయ రక్షణ కాపలాదారులు అని చాలామంది తమయొక్క కుటుంబము, పిల్లలు మరియు ప్రాణాలను సహితము లెక్కచేయకుండా ధైర్యముచేసి ఉగ్రవాదులను ఎదిరించి వారిచేత బాధింపబడిన ప్రజలను కాపాడారు. మనయొక్క అధికారులు త్వరితగతిన, ధైర్యముతోను పనిచేయుడమువలన అనేకులయొక్క జీవితము కాపాడబడింది.

"......పాపముచేయు ప్రతివాడును పాపమునకు దాసుడని .....". (యోహాను 8:34) అని గ్రంథ వాక్యములనుబట్టి ఈ నాటి ఇండియాలో కొన్ని సంవత్సరములుగా చాలామంది యవ్వనస్థులు కన్నులయొక్క ఇచ్ఛ, మాంసముయొక్క ఇచ్ఛ, మొబైల్ ఫోన్, అంతర్జాలములు అని కొన్ని లోక ఇంద్రియజ్ఞానములో చిక్కుకొని బందింపబడి ఉన్నారు. పాపము బంధకములో



చిక్ కుకొని పరితపించేవారు విడిపించుటకు ఎన్ నో శబ్ ధములుగదిలోవచ్ చినను, దానిని వినికూడ విననివారివలెఉండేక్ రైస్ తవ యవ్ వనస్ థులు ఈ రోజు చాలామంది కలరు. ఈ లోకములోఒక సెకనుకు ముగ్ గురు మరణిస్ తున్ నారు. ఈ పుస్ తకమును మీరు చదువుటకు ప్ రారంభించినది మొదలుకొని, ఈ సమయము వరకు సుమారు 5 నిమిషములు గడిచిపోయింది. ఈ 5 నిమిషములలోదాదాపు నిమిషమునకు 180 మంది సగటున 900 మంది యేసుని ఎరుగకుండ పాపముతోమరణించి నరకమునకు పోవుచునో యున్ నారు. ఇలాపాపములోచిక్ కుకొని చెరపట్ టబడి పోవుచున్ న యవ్ వనస్ థులను త్ వరితగతిన విడిపించి, ఎదురుగ వచ్ చేసవాళ్ లను ధైర్ యముతో ఎదిరించి ఎవరు పనిచేస్ తారు అని కోరిక కలిగిన మాటలతోనే, "....నేను ఎవని పంపెదను? మా నిమిత్ తము ఎవడు పోవునని ...." (యెషయా6:8) అని అడుగుచున్ నారు.



ఇశ్ రాయేలు దేశపు పట్ టణమైనటువంటి సమరయలోఆ రోజులలో కఠినమైనటువంటి కరువు ఏర్ పడింది. అదేసమయమందు సిరియారాజైనటువంటి బెన్ హదదు, తనయొక్ క సైన్ యమంతటిని పిలుచుకొని వచ్ చి సమరయను ముట్ టడివేసెను. ప్ రజలు తమయొక్ క స్ వంతపిల్ లలను వండి భోజనము చేసేస్ థాయికి కరువు భారముగాఉన్ నది. ప్ రతిరోజు ప్ రజలు కృశించిపోవుచున్ నారు. కరువుయొక్ క భారముచేత ఉండిన ఆ పట్ టణములో, "ఆహారము లేక తపించిన నలుగురు కుష్ టరోగులు సమరయలోఆహారములేక తపించుటకంటేసిరియా సైన్ యములోపోవుదము, ఒకవేళ సిరియాదండు దయచేసినట్ లయితేబ్ రతుకుదుము లేదంటే చనిపోవుదుము" అని తలంచి బయపడకుండా తమయొక్ క ప్ రాణాలను సైతము లెక్ కచేయకుండ, సిరియనుల పాళ్ యములోముందుగావచ్ చారు. తలంచి వచ్ చిన వీరి పాదాల శబ్ దమును ప్ రభువు రథములయొక్ క శబ్ ధములవలే, గుఱ్ఱముల యొక్ క శబ్ దములవలెమార్ చి సిరియాదండంతటిని పరిగెత్ తజేశారు. కుష్ టరోగులు దండులోని సైనికులు లేనిదానిని చూసి తమకు కావలసినంత మట్ టుకు తిని, బంగారము, వెండి వస్ త్ రములను దోచుకొని, తృప్ తిపొందుకొనిన వెంటనే"వారు–మనము చేయునది మంచి పనికాదు, నేటిదినము శుభవర్ తమానముగల దినము, మనము ఊరకొననేల? తెల్ లవారువరకు మనము ఇచ్ చటనుండినయెడల ఏదైన నొక అపాయము మనకు సంభవించును గనుక మనము వెళ్ లి రాజు ఇంటివారితోసంగతి తెలియజెప్ పుదము రండని....." (2 రాజులు. 7:9) అని చెప్ పుకుని తమయొక్ క శరీర రోగమును లెక్ కచేయకుండావారు తాము కుష్ టరోగులుగా ఉండుటవలన ప్ రజలను తమరిని రాళ్ ళతో కొడతారు అనుదానిని ఎరిగియుండికూడారాత్ రికిరాత్ రే ధైర్ యముగాపరిగెత్ తి పట్ టణముకొరకైన మంచి సువార్ తను రాజుకి తెలియజేశారు. ఈ విధంగా ప్ రభువు నలుగురు కుష్ టరోగులద్ వారా సమరయలోకరువులో బాధపడిన ప్ రజలను విడిపించి కాపాడారు.

నాకు ప్ రియమైన యవ్ వనస్ థులారా! ".....వచ్ చుచున్ నవాడు ఆలస్ యముచేయక వచ్ చును. (హెబ్ రీయులకు. 10:37). తమయొక్ క పట్ టణములోని ప్ రజలు కరువులో నశించుచున్ నప్ పుడు వారియొక్ క విముక్ తి సువార్ తను తెలుసుకొనిన కుష్ టరోగులు నిశబ్ ధంగాకూర్ చొనలేదు, తమయొక్ క ప్ రాణాలను లెక్ కచేయకుండాధైరముగాపరిగెత్ తి ప్ రజలకు విముక్ తి సువార్ తను ప్ రకటించారు. మిమ్ ములను చుట్ టుకొని వున్ నవారైన ప్ రజలు ప్ రతిరోజు నశిస్ తూనే ఉన్ నారు. వారికి విముక్ తి సువార్ తను ప్ రకటించుటకు మీయొక్ క పాదములు భయపడకుండా ధైర్ యముగాపరిగెత్ తినట్ లయితే, వారిని విడుదలతోపొందుకొనుటకు ప్ రభువైన యేసును పరలోకపు దూతలును సిద్ ధముగాఉన్ నారు. ఒక వేళ మనము విముక్ తి సమాచారమును ప్ రకటించనట్ లయితేకుష్ టరోగులు చెప్ పినట్ లు నింద మనమీద పడుతుందిఅనునది తెలుసుకొనెదముగాక.

# “పోరాటము” లేనిదే “విజయము” లేదు!




యవ్వన సాధకులకు నాయొక్క ప్రియమైన శుభములు. యవ్వన ప్రాయము అనునది గొప్ప ప్రాయము. ఈ యవ్వన ప్రాయములో మీరు దేనిని చూసి పరిగెడుతున్నారో, అదే మీయొక్క భవిష్యత్తుగా మారుతుంది. ఈ యవ్వన ప్రాయములో పరిగెడుతున్న ప్రతిఒక్క నిర్ణయము సరైన విధముగా, సరైన పద్ధతిలో, సరైన సమయములో ఉండినట్లయితే మనయొక్క జీవితము అనేకులకు మార్గదర్శకముగా ఉంటుంది. అలా మార్గదర్శకంగా నిలబడిన సాధకుని జీవితము మీయొక్క దృష్టికి....

హరిమాన్ అనే వ్యక్తి ముంబయిలో మిక్కిలి పేద కుటుంబములో పుట్టారు. చిన్ననాటినుండే సంగీతము మరియు క్రికెట్ వంటి రెండు విషయములలోను ఎక్కువ శ్రద్ధ గలవారు. తనయొక్క పాఠశాల మరియు కళాశాల రోజులలో మిక్కిలి శ్రద్ధగా చదివి చాలా రకాల విద్యాసంస్థలలో ఎక్కువ పట్టాలను పొందుకొన్నారు. ఇండియా అంతర్జాతీయ సంస్థైనటువంటి ‘విప్రో’ సంస్థలో వ్యాపార నాయకుడిగా పరిశ్రమలో తనయొక్క జీవితమును ప్రారంభించారు.

ప్రారంభ రోజులలో మిక్కిలి పోరాటముగా ఉన్నింది. ఉన్నా కాని హరిమాన్ పోరాడి వ్యాపార సంతలో విజయముతో అడుగుపెట్టారు. హరి తనయొక్క మిత్రులు నలుగురితో కలిసి Fabmart అనే ఆన్లైన్ వ్యాపారములో పాదముమోపారు. Fabmart అనునది Amazon, Flipkart చేసే అదే పనిని చేయుచున్నది. పాదము పెట్టినది మొదటి సంవత్సరము ఎటువంటి చిన్న అభివృద్ధికూడా లేదు, లాబమును ఇవ్వలేదు. మిక్కిలి పెద్దదైన వెనకడుగును చవిచూసింది.



వెనుకబాటుతనాన్ని ఎదుర్కొనిన హరిమాన్ మరియు ఆయనయొక్క స్నేహితులు కృంగిపోలేదు, ఇంకా ఉత్సాహముగా, Fabmall అనే ఇండియాలో యొక్క ఒకటిగాచేరి Online and Offlineలో కొందరిని వ్యాపారము చేయు సంస్థను ప్రారంభించారు. తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కేరళ మరియు కర్నాటక వంటి రాష్ట్రాలలో 300 అంగళ్లకు కిరాణా అంగడియొక్క కొందరి వ్యాపారమును విస్తారముచేశారు.

తరువాత 2011లో “Bigbasket” సంస్థను ప్రారంభించారు. Bigbasket అనే Online Shoppingలో 1000కి పైబడిన Brands మరియు 20,000కు అధికమైన తయారీలను చూడవచ్చును. Bigbasket, కాయగూరలు మొదలు అన్నిరకాలైన వస్తువులను తగ్గింపుధరలకే అమ్మకము జరుపుచున్నది. Bigbasket ప్రారంభించబడిన మొదటి 6 నెలలు మిక్కిలి కఠినమైనవిగా ఉండినది. అయినాకూడ హరిమాన్ వెంబడించుచు వచ్చిన సవాళ్లను ఎదుర్కొనెను. మునుపటి సంస్థలలో అనేక నష్టాలను చూసినందువలన సులభంగా ఇందులో విజయమును చూశారు. ఈ రోజు Bigbasketయొక్క విలువ కోట్లలో హెచ్చింపబడియున్నది. Bigbasket గురించి తెలియనివారు ఎవరులేరు. కొన్ని సాధనలను చేసియున్నారు హరిమాన్.



big basket
India's largest online supermarket

**దీనిని చదువుచున్న స్నేహితులారా! విజయమును పొందుకొనుట చాలా సులభము, కాని విజయముకొరకు ఎత్తి వేసే ప్రతి అడుగు చాలా చాలా ముఖ్యము. ఓటములు వచ్చినట్లయితే సంతోషించుటకు నేర్చుకొనండి. ఎందుకనగా ఆ ఓటమే విజయబాటకు నేరుగా మిమ్ములను నడిపిస్తుంది. విజయమును చూసి ఆనందంతో నిలబడకుండా అందుకు పైన ఒక అడుగు ముందుకేసి దానిని మీకు స్వంతముగా చేసుకొనండి!**

# ధైర్యముగా నిలబడు!




క్రైస్తవ జీవితములో చాలా ముఖ్యమైన ఒక గుణము ధైర్యము. ధైర్యములేకుండా ఈ ప్రపంచములో మనము దేవునికి ప్రియమైన సాక్ష్యమైన జీవితమును జీవించుట చాలా కష్టము. యేసు స్వయంగా గ్రంథములో, "లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించియున్నానని నెను." (యోహాను 16:33). అవును స్నేహితులారా, ఈ ప్రపంచం మన ప్రభువైన యేసు క్రీస్తుని తెలుసుకొనలేదు. కాబట్టి, దేవుడిని తెలుసుకొనిన మనము ఈ ప్రపంచంలో జీవించేరోజులలో అనేక సవాళ్లను ప్రతిరోజు ఎదుర్కొనే పరిస్థితులు కలుగుట సాధారణమే. అటువంటి పరిస్థితిలో దేవుని పరిశుద్ధాత్ముడు అనుగ్రహించు ధైర్యములేకుండా ఎదుర్కొనుట చాలా కష్టము.

గ్రంథములో దేవుడు ధైర్యముతో తాము ఎదుర్కొనిన సవాళ్లను ఎదుర్కొనిన కొంతమంది పరిశుద్ధులయొక్క జీవితములో జరిగిన కొన్ని సంఘటనలను చూద్దాము. దావీదు గొఱ్ఱెలనుమేపు సాధారణమైన ఒక యవ్వనుడిగా ఉండిన కాలములో, ఇశ్రాయేలుకు విరోధముగా ఫిలిష్తీయులయొక్క సైన్యము వచ్చింది. వారిలో ఒకడైనటువంటి గొల్యాతు అనే ఒక వీరుడు ఇశ్రాయేలీయులను ప్రతిరోజు నిందించుచు వచ్చేను. ఇశ్రాయేలు సైన్యము అంతా వాడిని వాడి మాటలను విని బయపడి నిలబడ్డారు. ఆ సమయమందు, యుద్ధవీరులుగా ఉండిన తన సహోదరులకు ఆహారము తీసుకొని వెళ్లిన దావీదు చెవిలో గొల్యాతుయొక్క మాటలు పడ్డాయి; దేవునియొక్క ధైర్యముతో నిండుకొనిన దావీదు, "....జీవముగల దేవుని సైన్యములను తిరస్క రించుటకు ఈ సున్నతి లేని ఫిలిష్తీయుడు ఎంతటి వాడు..." (1 సమూయేలు 17:26). అప్పుడు గొల్యాతు దావీదును ఎదుర్కొనినప్పుడు, ఒక రాయిని తీసుకొని వడిసెలలో ఉంచి చుట్టి గొల్యాతు నుదుటిమీద విసిరాడు. ఆ ఫిలిష్తీయుడు బోర్లపడి మరణించెను.

చూడండి స్నేహితులారా, దావీదు విశ్వాసము, ధైర్యము కలిగిన మాటలను పలికాడు. బదులుగా, అయుధ శిక్షణ, యుధ శిక్షణ కలిగిన ఇశ్రాయేలు సైన్యమే; ఒకే ఒక్క వీరుడిని చూసి బయపడి నిలబడ్డారు. కారణం ఏమి? దావీదుకు తన దేవుడు ఎవరని సరైన అవగాహన కలిగియుండెను. ప్రతిరోజు వాడు దేవుడిని వెదకినందువలన ఆ అవగాహన ఆయనకు కలిగింది.



బబులోను రాజైనటువంటి నెబుకద్నెజరు తనయొక్క ఒక బంగారు విగ్రహమును తనయొక్క పౌరులు అందరు తలవంచి నమస్కరించాలి. అట్లు నమస్కరించనట్లయితే వారికి మరణము సంభవించును అనే శాసనమును విధించినప్పుడు కూడా, యూద యవ్వనస్థులైనటువంటి షద్రకు, మేషకు, ఆబేద్నెగో అనువారు ధైర్యముగా రాజుని చూసి, 'మేము ఆరాధించే దేవుడు మమ్మును నీ చేతినుండి విడిపించును. విడిపించకపోయినా మేము మీ యొక్క దేవతలకు ఆరాధన చేసెదిలేదు' అన్నారు. వారి యొక్క ధైర్యముయొక్క ఫలితము ఏమి? దేవుడు వారిని కాపాడిన విధము చూసి నెబుకద్నెజరు రాజుగారే, 'ఇశ్రాయేలు దేవుడే, నిజమైన దేవుడు' అని అంగీకరించుటకు జరిగింది (దానియేలు. 3).

దీనివలే, క్రొత్త నిబంధనలోను, యేసుయొక్క శిష్యులుకూడ, అపోస్తలులు వ్యతిరేకతల మధ్యలో, పరిశుద్ధాత్ముని ధైర్యముతో దేవుని సాక్షిగా జీవించారు అని గ్రంథము ధృవీకరిస్తుంది. అవును స్నేహితుల్లారా, సవాళ్లు కలిగిన పరిస్థితులలో మనము దేవునియొక్క పిల్లలు అనునది మరచి జీవించుట విశ్వాసజీవితముకాదు. దేవునితో గల లోతైన విశ్వాస సంబంధమే ధైర్యమును మనలో పుట్టిస్తుంది.

**".... నిబ్బరముగలిగి ధైర్యముగా నుండుము, దిగులుపడకుము జడియకుము. నీవు నడుచు మార్గమంతటిలో నీ దేవుడైన యెహోవా నీకు తోడై యుండును." (యెహోషువ 1:9).**



# విశ్వసిస్తే ఆశీర్వాదము!

అందుకు యేసు–(నమ్ముట) నీవలననైతే, నమ్మువానికి సమస్తమును సాధ్యమే యని అతనితో చెప్పెను. (మార్కు 9:23).

శాతాను ద్వారా బాధింపబడి, మరణకరమైన కట్లతో ఉన్న నా కుమారునికి ఒక విడుదల కలుగదా? ఈ మరణ కట్టు మారదా? అని తలంపుతో ఒక తండ్రి యేసువద్దకు వచ్చుచున్నాడు. చిన్ననాటినుండి ఈ ప్రభావము ఉన్నందువలన తన కుమారునియొక్క స్వస్థతకొరకు చాలామంది వైద్యులయొద్ద వెళ్ళియుండవచ్చును! సాతానును తరిమేవారివద్దకు తీసుకొనివెళ్ళియుండవచ్చును! ఎలాగైన నా కుమారునికి విడుదల కలగదా అని చాలా ప్రయత్నాలను ఆ తండ్రి చేసియుండవచ్చును. ఎక్కువమొత్తంలో ధనమును ఖర్చు చేసియుండవచ్చును, కాని స్వస్థత లభించలేదు. ఏమార్పు, ఓటమి, వెళ్లిన స్థలమంతా నీకుమారుని స్వస్థత కలుగని ఒక దయనీయమైన పరిస్థితి.

ఆ పరిస్థితిలో తాను యేసునిగురించి తెలుసుకొని కుమారుని తీసుకొని వచ్చాడు. ఇక్కడికి వచ్చినట్లయితే శిష్యులనుమాత్రమే చూచుటకయ్యింది. శిష్యులద్వారా ఆ దురాత్మను వెళ్లగొట్టుటకు కాకపోయింది. అప్పుడు ఆ తండ్రి వెంటనే. “అది వాని నాశనము చేయవలెనని తరచుగా అగ్నిలోను



నీళ్లలోను పడద్రోయును. ఏమైనను నీవలననైతే మామీద కనికరపడి మాకు సహాయము చేయుమనెను”. (మార్కు 9:22) అని యేసువద్దకు వచ్చి మొరపెట్టుకున్నాడు. “అందుకు యేసు–(నమ్ముట) నీవలననైతే, నమ్మువానికి సమస్తమును సాధ్యమేయని అతనితో చెప్పెను”. (మార్కు 9:23) అని అద్భుతమైన మాటను చెప్పుచున్నాడు. ఈ రోజు ఒక క్షేమకరమైనది కలుగదా అన్న కోరికతో ఆశీర్వాదమును ఎదురుచూచుచుండిన మిమ్ములను చూసి, “నా కుమారుడా(ర్తె) నీవు విశ్వసించినట్లయితే నేను అద్భుతముచేయుటకు అవుతుంది, నీకు స్వస్థత అనుగ్రహించుటకవుతుంది, నేను నిన్ను ఆశీర్వదించుటకవుతుంది, ఎటువంటి బాధలన్నింటిలోనుండి నేను విడుదల అనుగ్రహించుటకవుతుంది. కాని నీవు విశ్వసించవలెను. నీవు విశ్వసించినట్లయితేనే నీవు ఈ అద్భుతమును చూచుటకవుతుంది” అని యేసు మీకు చెప్పుచున్నారు.

మనుష్యులమీద విశ్వాసముంచకుండా, “యేసుమాత్రమే నన్ను ఆశీర్వదించుటకవుతుంది” అని

ఆయనమీద మీరు విశ్వాసమును ఉంచినట్లయితే, మీకు అద్భుతముచేయునట్లుగా దేవుడు వాగ్దానముచేయుచున్నాడు. నీవు విశ్వసించినట్లయితే అవుతుంది. విశ్వసించువానికి అన్ని సాధ్యమే. లేదు, ఇది తీర్చలేని సమస్య అని చెప్పుచున్నారా, ఇంకా కాపాడటం కష్టం అని చెప్పుచున్నారు అని కలతతో నిలబడియున్నారా? మనుష్యులు సాధ్యపడదు అని చెప్పే విషయమును, యేసువల్ల చేయుటకు అవుతుంది. ఇంకా మీకు సంతానము కలిగే అవకాశమేలేదు అని వైద్యము చెప్పవచ్చును. కాని "నేను నిన్ను ఆశీర్వదించుటకవుతుంది, నీ వల్ల

## సరే, ఈ అద్భుతమును ఎలా పొందుకొనవలెను?

విశ్వాసముద్వారానే పొందుకొనుటకవుతుంది. విశ్వాసము లేకుండా ప్రభువువద్ద అద్భుతము పొందుకొనలేము. ముందుగా యేసు నాతో ఉన్నారు అనునది విశ్వసించవలెను. ఆయన వద్ద వేడుకొనునప్పుడు, అద్భుతముచేయువాడు అనునది విశ్వసించాలి. అలా మీరు విశ్వసించునప్పుడే పొందుకొనుటకవుతుంది అని గ్రంథము చెప్పుచున్నది.

మత్తయి 9వ అధ్యాయములో, యేసు వీధి మార్గముగా వెళ్ళుచున్నప్పుడు, ఆయన యేసు అని తెలుసుకొనినవెంటనే ఇద్దరు గ్రుడ్డివారు, "దావీదు కుమారుడా మమ్ములను కనికరించుమని" అని యేసుని చూసి పిలిచారు, యేసు మాట్లాడకుండ వెళ్ళుచున్నారు. వారు వదలకుండా, ఎలుగెత్తి పిలిచారు. యేసు ఒక ఇంటిలోనికి వెళ్లినప్పుడు అక్కడికి కూడా వచ్చారు. అప్పుడు యేసు వారిని చూసి, "నేను ఇది చేయగలనని మీరు నమ్ముచున్నారా? అని వారి నడుగగా వారు–నమ్ముచున్నాము ప్రభువా అని ఆయనతో చెప్పిరి" (మత్తయి 9:28, 29). అప్పుడు. యేసు, "మీ నమ్మికచొప్పున మీకు కలుగుగాక" అని చెప్పినంతలో వారు చూపుపొందుకొన్నారు అని వాక్యము చెప్పుచున్నది.

ఇప్పుడు మిమ్ములను చూసి, "నా కుమారుడా(ర్తె), నీవు ఎదురుచూచుచున్న అద్భుతమును చేయుటకు నావద్ద శక్తికలదు అని విశ్వసించుచున్నావా?" అని యేసు



అడుగుచున్నారు. మీరు ఏమి సమాధానము చెప్పబోవుచున్నారు? మీ సమాదానమును అనుసరించే యేసు మీకు అద్భుతమును చేయును.

లూకా 7:37-50వ వాక్యముల వరకు చదువుచున్నప్పుడు, ఒక సంఘటన వ్రాయబడియున్నది, యేసు విందు కొరకు ఒక ఇంటిలో కూర్చొనియున్నప్పుడు ఒక స్త్రీ పాపముద్వారా సమాధానమును కోల్పోయి, ప్రశాంతతను కోల్పోయి, పరిశుద్ధతను కోల్పోయి యేసును చూచుటకు వచ్చింది. పాపము క్షమించబడవలెను, పాపమునుండి విడుదల కావాలి అని యేసువద్దకు వచ్చి కన్నీరు కార్చి పాదమువద్ద కూర్చొని ఏడ్చుచున్నది. అప్పుడు "అందుకాయన— నీ విశ్వాసము నిన్ను రక్షించెను, సమాధానము గలదానవై వెళ్లుమని ఆ స్త్రీతో చెప్పెను." (లూకా 7:50) నీ విశ్వాసము నిన్ను పాపమునుండి రక్షించింది, నీ పాపము నీకు క్షమించబడింది అని చెప్పి యేసు పంపుచున్నాడు.

అలాగైతే విశ్వాసముద్వారానే పాపపు క్షమాపనను పొందుకొననవుతుంది, పాపమునుండి విడుదలను పొందుకొనుటకవుతుంది. నా పాపమును కూడా యేసు క్షమించును, నా పాపమునుండి యేసు విడుదలను అనుగ్రహించును అని విశ్వాసముతో ఈరోజు విడుదలను, పాప క్షమాపనను పొందుకొనుటకవుతుంది. మీ విశ్వాసమును దేవుడు ఎదురుచూచుచున్నాడు. నీవు విశ్వసించినట్లయితే అవుతుంది.

**ప్రియమైన యవ్వనస్థులారా! ప్రభువైన యేసు క్రీస్తు నీతో మాట్లాడియున్నారు. సమస్య, పోరాటములు, అవసరతలు, ఇక్కట్లు అని ఏమిచేయాలో అని నిలబడుచున్నారా? మీరు విశ్వసించినట్లయితే అద్భుతములను పొందుకొనుటకవుతుంది, ఆశీర్వాదమును పొందుకొనుటకవుతుంది అని యేసు చెప్పుచున్నారు. యేసుమీద విశ్వాసముంచి ప్రార్థించేటప్పుడు, ఆయన మీకు అద్భుతముచేయుటను మీరు చూడగలరు. మీరు అడుగుచున్న విషయములో అద్భుతమును పొందుకొంటారు! విశ్వసించండి! ఆశీర్వాదమును పొందుకొనండి!**



# అబీమెలెకు

## [గిద్యోను కుమారుడు]

**చదువుము: న్యాయాధిపతులు 9వ అధ్యాయము**



యెహోషువ తరువాత ఒత్నీయేలు, ఏహూదు, షమ్గరు, దెబోరా, గిద్యోను అని చాలా న్యాయాధిపతులను ప్రభువు అందించారు. పైన సూచించిన న్యాయాధిపతులను గురించి గడచిన నెలలో చదివాము. ఈ నెల ఇశ్రాయేలుయొక్క ఆరవ న్యాయాధిపతి అబీమెలెకును గురించి చూద్దాం.

### పరిచయం

గిద్యోను ఇశ్రాయేలు జనులను మిద్యానీయుల చేతిలోనుండి కాపాడిన న్యాయాధిపతి; గిద్యోను తన పనిమనిషియొద్ద కనిన కుమారులలో ఒకడు అబీమెలెకు. ఇతను బయల్బెరీతు గుడినుండి పొందుకొనిన 70 వెండి నాణెల ద్వారా అల్లరిజనముతో కలిసి రాజ్యబారముకొరకు తన సహోదరులు 70 మందిని ఒక్క రాతిమీద చంపాడు. ఇందులో యోతాము అనే గిద్యోను యొక్క చిన్నకుమారుడు మాత్రము తప్పించుకొనినాడు.

### జీవిత చరిత్ర

అబీమెలెకు ఇశ్రాయేలుయొక్క ఒక చిన్నప్రాంతాన్ని 3 సంవత్సరాలుగ పరిపాలనచేశాడు. దాని తరువాత అతనికి షెకెముయొక్క పెద్దవారికి మధ్యలో వైరముకలిగించే దురాత్మను దేవుడు పంపెను. షెకెముయొక్క పెద్దమనుష్యులు అతనిని హత్య చేయుటకు ప్రయత్నము చేశారు. కాని అబీమెలెకు యొక్క నమకస్తుడైనటువంటి జెబులు ఆ ప్రణాళికను కొందరు మనుష్యులద్వారా అతనికి తెలియజేశారు. దానితోపాటు రాత్రిపూట పట్టణపు ద్వారములో వేచియుండిన వారిని ఎదుర్కొనుటకు ప్రణాళికను అందజేశాడు. దానివలె షెకెము పట్టణముయొక్క ప్రజలు చాలామందిని అబీమెలెకు ఏర్పరచాడు. దానితరువాత తేబేసుకు పట్టణమునకు వైపుకు తిరిగాడు. షెకెము పట్టణముయొక్క ప్రజలు, తేబేసుయొక్క ప్రజలు భద్రతను వెదకి ఆ పట్టణముయొక్క మధ్యనుండి ఎత్తైన గోపురములో ఆశ్రయముపొందారు. వారిని అగ్నితోకాల్చివేయుటకు అబీమెలెకు సిద్ధపడినప్పుడు ఒక స్త్రీ ఒక తిరుగటిమీద రాతిని అతని తలమీద పడవేసినందున అతని కపాలము పగిలెను. వెంటనే అతడు తన ఆయుధములను మోయువాడిని చూసి, ఒక స్త్రీ నన్ను చంపెను అని వేరొకరు చెప్పుకొనకుండునట్లు, నీవు నీ కత్తిని తీసి నన్ను చంపివేయి అన్నాడు. అలాగే అతనిని చంపివేసెను.

### నేర్చుకొనవలసిన పాఠము

అబీమెలెకు తనయొక్క 70 సహోదరులను చంపి తన తండ్రికి కీడు చేసెను, దేవుడు అతనిని చంపాడు. అతడు ఎలా ఒకే రాతిమీద తన సహోదరులను చంపాడో, అదేవిధంగా ఒకే రాతిద్వార అతడుకూడ మరణమును పొందుకొన్నాడు. కాబట్టి, ఎల్లప్పుడు కీడు చేయుటకు ముందు బాగా ఆలోచించి చేయవలెను. ఉదయము చేసేది మధ్యాహ్నము పండుతుంది అన్న ఒక సామెత కలదు. ఈ రోజు మనము మంచి చేసినట్లయితే రేపటికి మనకు మంచి జరుగుతుంది. కీడు చేసినట్లయితే కీడు వచ్చిమనలను చేరుతుంది అనునదే అబీమెలెకుయొక్క జీవితము మనకు నేర్పించే పాఠముగా ఉన్నది.



# దమస్కు

ప్రియమైన యవ్వనస్థులారా! 'లేఖనాల దేశములు' అన్న శీర్షికలో, ప్రతినెల, లేఖనములలో సూచించబడిన కొన్ని దేశములను, దాని విశిష్టతలను ప్రత్యేకమైన ఘట్టణములను గురించి, కొన్ని ఆసక్తికరమైన విషయాలను మీరు చదువుచున్నారు! తదుపరి, ఈ నెల చూడబోయే పట్టణముయొక్క పేరు "దమస్కు".

దమస్కు పట్టణముగురించ్చి తలంచుకొనునప్పుడు, మొదట మనకు గుర్తుకు వచ్చే వ్యక్తి, తార్సువాడైన "సౌలు" (తరువాత పౌలుగా మారారు).

## పరిచయం

◂ ఆ కాలములో, సౌలు, ఆది అపోస్తల సంఘక్రైస్తవులను శ్రమపెట్టుటను తన ధ్యేయంగా కలిగియున్నారు.

◂ ఇటువంటి సౌలు, తరువాతిరోజులలో, క్రీస్తుకొరకు రక్త సాక్షిగా మరణించినందుకు, ప్రారంభమైన స్థలమే దమస్కు. (అపోస్తలు 9:3-6).

◂ అవును! ఈ దమస్కునకు వెళ్లే మార్గములోనే, సౌలు యేసు క్రీస్తుని ప్రేమను, ఆహ్వానమును తెలుసుకున్నారు. (ENCOUNTERED CHRIST).

## ముఖ్యాంశాలు

◂ దమస్కు పట్టణము, ప్రస్తుతము సిరియా దేశముయొక్క రాజధానిగా ఉన్నది (DAMASCUS – CAPITAL OF SYRIA).

◂ సిరియాయొక్క నైరుతి మూల ఉన్నటువంటి ఈ పట్టణము "తూర్పు ముత్యము" అని పిలువబడే పచ్చదనము అందము కలిగియున్న ఒక పట్టణమవుతుంది.

◂ సిరియా దేశములో ఎక్కువమొత్తం ఇస్లామీయులే అయినప్పటికి, పౌలుయొక్క చరిత్ర కొరకైన కొన్ని సూచనలు ఇంకా దమస్కులో ఉన్నవి.

◂ లేఖనములో 2 థెస్సలోనీకయులకు 11:32-33లో పొందుపరచబడిన సంఘటనలో, ఒక గంపలో, కిటికీ ద్వారా క్రిందికి దిగి పౌలు తప్పించుకొనినట్లు నమ్మబడే స్థలములో, పునీత పౌలు దేవాలయము ఒకటి సిరియా దేశములో నిర్మించబడియున్నది.



# హెబ్రీ మంత్రసానులు

## బిడ్డను కాపాడుటకు ధైర్యముగా వ్యవహరించారు...



యోసేపు కాలమునకు తరువాత వచ్చిన ఐగుప్తు రాజు, చిబ్రాల్, పూవాన్ అనే ఇద్దరు వైద్యురాండ్రను పిలిచి "హెబ్రీ స్త్రీలకు ప్రసవము చూచునపుడు, ఆడపిల్లలను ప్రాణాలతో వదిలివేసి, మగపిల్లలను చంపివేయులాగున ఆజ్ఞాపించాడు. కాని ఆ ఇద్దరు మంత్రసానులు ఫరోకు భయపడకుండా, దేవునికి బయపడినందువలన హెబ్రీయులకు కలిగిన మగ పిల్లలను ఫరో ఆజ్ఞానుసారము చంపకుండా ధైర్యముతో కాపాడారు. ఫరోను సంతోషపెట్టుటకంటే ప్రభువు ద్వారా సృషించబడిన ప్రాణమును కాపాడుటకు ధైర్యముగా వ్యవహించారు. అదిమాత్రమే కాకుండ ఫరో యొక్క వైద్యురాండ్రల యొద్ద మగ పిల్లలను మీరు కాపాడినది ఎందుకు అని అడిగినప్పుడు, హెబ్రీ స్త్రీలు, ఐగుప్తు స్త్రీలవంటి వారు కాదు, వారు మంచి బలముకలిగినవారు, వెళ్ళుటకు ముందుగానే ప్రసవించియుందురు అని మిక్కిలి ధైర్యముతో మాట్లాడారు. దీనివల్ల దేవుడు వైద్యురాండ్రకు మంచిని చేసి, వారి కుటుంబములు ఆశీర్వదించబడునట్లు చేసెను. (చదువుము: నిర్గమ. 1:15-22)

**ప్రియమైన యవ్వనస్థులారా! మంచిని చేయుటకు ధైర్యముగా ముందుకు రావాలి. ఆరోజు ఆ ఇద్దరు వైద్యురాండ్ర ధైర్యముగా వ్యవహరించినందువలన వారి కుటుంబములు మాత్రమే కాకుండా అనేక హెబ్రీ కుటుంబములు అభివృద్ధి చెందునట్లు దేవుడు చేశాడు. మీరు కూడ మంచిని చేయుటకు ధైర్యముగ పరిగెత్తండి!**

# ఫినేహాసు

## పాపమును ఎదిరించుటకు ధైర్యముగా వ్యవహరించాడు....

బాలాకు అనేవ్యక్తి బిలాముకు ధనమును ఇచ్చి ఇశ్రాయేలీయులను శపించునట్లు ఎంత ప్రయత్నముచేసిన అతని వల్ల శపించుటకు కాలేదు. అందువలన బిలాము బాలాకువద్ద ఇశ్రాయేలు ప్రజలను దేవునివద్దనుండి దూరం చేయుటకు మోయాబీయులకు రెచ్చగొట్టి వారియొక్క విగ్రహములను అనుసరించునట్లు చేసి, వేశ్యతనము చేయునట్లు చేసి వారిని దేవుని వద్దనుండి దూరము చేయుటకు ప్రయత్నించునట్లు చెప్పాడు. (సంఖ్యా. 31:15,16; 2 పేతురు 2:5; యూదా 1, ప్రకటన. 2:14). దానిప్రకారముగానే ఇశ్రాయేలు ప్రజలు మోయాబు స్త్రీలతో వేశ్యతనము చేయుటకు ప్రారంభించారు. పాపము పాళ్యములో పెరిగినప్పుడు దేవుని ఉగ్రతరగులుకొనింది. ప్రజలు పెద్ద తెగులుచేత బాధించబడ్డారు. దేవుని కోపము పోవుటకు దేవుని ఇష్టములేని విషయములను చేసినవారిని మిట్టమధ్యాహ్నము ప్రభువుయొక్క సన్నిధిలో తీసివేయుటకు ఆజ్ఞాపించారు. మోషే ఇశ్రాయేలు సంతతివారందరు యాజక గుడారము ఎదురుగా ఏడ్చుచున్నప్పుడు, ఫీనేహాసు అనే యవ్వనస్థుడు మాత్రము దేవుని మీద ఉన్న భక్తివైరాక్యముచేత కోపము చేత, ధైర్యముగా సభమధ్యలోనుండి లేచి, ఒక ఈటెను తన చేత పట్టుకొని, జిమ్రీ అనే మనుష్యుడు కొజ్బీ అనే మిద్యాను స్త్రీతో వేశ్యతనము చేస్తున్న గదిలోనికి ఎళ్ళి వారి ఇద్దరియొక్క కడుపులో పొడిచి ఇద్దరిని చంపివేసెను. అప్పుడు ఇశ్రాయేలు ప్రజలు సంతతివారిలో కలిగిన తెగులు నిలిచిపోయింది. (చదువుము: సంఖ్యా. 25వ అధ్యాయము).



**ప్రియమైన యవ్వనస్థులారా! ఫీనేహాసుకు దేవుడు మీద ఉన్న భక్తి వైరాక్యము అతనికి పాపము మీద ఉండిన ద్వేషమును తెలియజేసింది. ప్రభువు యొక్క చిత్తమును చేయుటకు ధైర్యము అవసరము. భయము దిగులుకలిగినవారివల్ల దేవుని యొక్క చిత్తమును చేయలేరు. తెగింపుతో పాపము చేయుటకు ధైర్యము ఉండునప్పుడు దానిని అడ్డుకొనుటకు దేవుని పిల్లలైనటువంటి మనకు ఎంత ధైర్యము అవసరము అనునది ఆలోచించి చూడండి.**

# అమ్నోను

## తప్పుడు పనిని చేయుటకు ధైర్యము చేసి బయలువెళ్లాడు...



దావీదు కుమారుడైనటువంటి అబ్షాలోముకు తామారు అనబడే సౌందర్యముగల ఒక సహోదరి ఉండెను. దావీదు మరోక కుమారుడైనటువంటి అమ్నోను ఆమెయొక్క అందమును మైమరచిపోయి, ఆమె మీద మోహము తెచ్చుకొని రోగగ్రస్థుడయ్యాడు. ఆమె పురుషుడిని ఎరుగకుండినందువలన ఆమెకు కీడు చేయుటకు అమ్నోను చింతించాడు. అతడు, యెహోనాదాబు అనబడే కపడముగలవాడయినటువంటి తన స్నేహితునియొక్క దుష్టఆలోచన చొప్పున, రోగ్రగ్రస్థునివలె నటించి, తన చెల్లెలైనటువంటి తామారును తన తండ్రైనటువంటి దావీదు ద్వారానే రప్పించి, సిద్ధపరచబడిన భోజనము ఇచ్చునట్లు ఆమె వద్ద తప్పుగా మాట్లాడించుటకు ప్రయత్నించాడు. తామారు, 'నా సహోదరుడా, నన్ను అవమానించకు, ఇటువంటి  జారకార్యమును చేయకుము' అని ఎంత బ్రతిమలాడినను, ఆమె మాటలను వినకుండా అమ్నోను ఆమెను బలవంతముచేసి తన సహోదరి అని కూడ చూడకుండా ధైర్యముగా ఆమెవద్ద తప్పుగా నడుచుకొన్నాడు. ఈ విషయమునకు తరువాత తామారు మీద అమ్నోను ఆమె కలిగియున్న మోహము ద్వేషముగా మారి, ఆమెని తృణీకరించి, ఇంటిని నుండి బయటికి గెంటివేసి తలుపును తలుపునువేసెను. దీనిని తెలుసుకున్న తామారుయొక్క సొంత సహోదరుడైనటువంటి అబ్షాలోము మిక్కిలి కోపగించుకొని, అమ్నోను రెండుసంవత్సరములకు తరువాత విందు ఒకటికి ఆహ్వానించి, అతడు ద్రాక్షరసము త్రాగి మత్తులో ఉన్నప్పుడు, అబ్షాలోముయొక్క పనివారు అతనిని కొట్టి చంపారు. (చదువుము: 2 సమూయేలు. 13:1-18).

**ప్రియమైన యవ్వనస్థులారా! తప్పుడు సలహావల్ల ఇచ్ఛయైన పనిని చేయుటకు ధైర్యముతో వ్యవహరించాడు అమ్నోను. అందువల్ల మరణమును పొందుకొన్నాడు. ఈ యవ్వన వయస్సులో దేవునికి ప్రియములేనటువంటి విషయములను ధైర్యముగా చేయ్యకుండా దానిని ఎదిరించి నిలబడే ధైర్యము మీకు కలదా?**

# 3 బలాఢ్యులు


## దావీదుయొక్క కోరికను నెరవేర్చుటకు ధైర్యముచేసి వెళ్ళారు...

సౌలుయొక్క మరణానంతరమ దావీదు ఇశ్రాయేలీయులంతటికి మీద రాజయ్యాడు. పిలిష్తీయులకు ఇశ్రాయేలీయులకు యుద్ధము జరుగుచున్నప్పుడు, దావీదు అదుల్లాము అనబడే గుహలో దాగుకొనియున్నాడు. ఫిలిష్తీయులు దావీదును చుట్టుకొని యున్నారు. దావీదు ఒకరోజు బెత్లెహేముయొక్క గవినియొక్క బావిలోగల నీటిని త్రాగుటకు ఆశపడ్డాడు. కాని ఇప్పుడు పిలిష్తీయులు దానిని ఆక్రమించుకొనియున్నారు. కాబట్టి దానిని చూసి దానినుండి త్రాగుటకు నీటిని తేవలెనని మిక్కిలి కోరిక కలిగి, తనయొక్క వీరులను చూసి ఆ బావినుండి నా దాహముకొరకు కొంచెము నీటిని తీసుకొనివచ్చువాడు ఎవడు అని అడిగినప్పుడు దావీదు యొక్క ముగ్గురు బలాఢ్యులైనటువంటి యోషేబెష్షెబెతను, ఎలియాజరు మరియు షమ్మా అనువారు, పిలిష్తీయుల పాళ్యమునకు ధైర్యముగా దూరిపోయి, ఆ బావినుండి నీటినిముంచుకొని దావీదు వద్ద ఇచ్చారు. శత్రువుయొక్క ఆస్థానమునుండి కొంచెముకూడ బయములేకుండా వారియొక్క ప్రాణమునుసైతము లెక్కచేయకుండా ధైర్యముచేసి పోయి ఆ ముగ్గురు బలాఢ్యులు తీసుకొనివచ్చిన నీటిని త్రాగుటకు మనస్సులేదు అని దానిని ప్రభువుకొరకు పారబోసెను. (చదువుము: 2 సమూయేలు. 23:8-17).



**ప్రియమైన యవ్వనస్థులారా! ఈ ముగ్గురు బలాఢ్యులు తమ ప్రాణమును తాకట్టుపెట్టి. శత్రువుయొక్క దండులోనికి వెళ్ళి నీటిని తీసుకొనివచ్చి. తమరాజుయొక్క కోరికను నెరవేర్చారు. ఈ రోజు మీ దేవుడైనటువంటి యెహోవా హృదయకోరికయైనటువంటి సువార్తను ప్రకటించే పనిని దేనికైనాసరే, ఎవరికైనాసరే భయపడకుండా ధైర్యముతో చేయుటకు సిద్ధముగా మీరు ఉన్నారా?**

# దేవునికి యిష్టానుసారుడైన మనుష్యుడు!



## దావీదు పాలన!

**ప్రియమైన తమ్ముడు, చెల్లెలు! మనము తదుపరి ఈ చరిత్రపుటలలో, దావీదును శీర్షికగా చేసుకొని ధ్యానించుకొని వచ్చుచున్నాము. దావీదు తనయొక్క 30వ వయస్సులో (2 సమూయేలు. 5:4) రాజుగామారి, తనయొక్క 70వ వయస్సు వరకు, యూదాను 7 సంవత్సరములు, సమస్త ఇశ్రాయేలును 33 సంవత్సరములును అని సుమారు 40 సంవత్సరములు పరిపాలించాడు. ఎంతో మంది రాజులు ఇశ్రాయేలీయులను పరిపాలించినప్పటికి, యెష్షయి కుమారుడైనటువంటి దావీదు నా యిష్టానుసారుడైన మనుష్యుడుగా చూశాను. (అపోస్తలులు 13:22) అని దావీదును గురించి మాత్రమే ప్రభువు సాక్ష్యముచెప్పుచున్నాడు. మొత్తము గ్రంథములో, తన యిష్టానుసారుడైనవాడు అని ఒక వ్యక్తిని గురించి మాత్రమే ఇలా సాక్ష్యముగా ప్రభువు చెప్పుచున్నారు. కారణం ఏమి? అలా దావీదువద్ద కనబడిన ప్రత్యేకత (Individuality) లేదా ఆయనయొక్క గుణాతిశయము (Character) ఏమి?**

### ప్రభువువద్ద విచారణచేసె గుణము!

నా ప్రియమైన యవ్వనస్థుల్లారా! దావీదు దేనిని చేసినను తన యిష్టానుసారము, తన భార్యలయొక్క యిష్టప్రకారమో లేద తనయొక్క సలహాదారులయొక్క, సైన్యాధికారులు అని ఎవరివద్దను విచారణచేయ్యడు. బదులుగా తన దేవుడైన ప్రభువువద్ద, ప్రభువా, నేను దీనిని చేసెదనా? మేము వీరిని తరిమెదమా? మాకు విజయము దొరుకుతుందా? నేను ఎక్కడికి వెళ్లవలెను? ఏమి చేయవలెను? అని విచారణ చేసి, ప్రభువుయొక్క ఆలోచనచొప్పున చేసే ఒక గుణము ఉండెను (1 సమూయేలు. 23:2,4; 2 సమూయేలు.2:1; 5:19,23; 1 దినవృత్తాంతములు. 14:10).

1 సమూయేలు. 30లో అమలేకీయులు, దావిదుయొక్క నివాసమైనటువంటి సిక్లగు పట్టణమునకు వచ్చి, అన్నింటిని దోచుకొనినతరువాత, అక్కడున్న అన్ని కుటుంబములను, దావీదుయొక్క భార్యలను, ఆ నగరమును అగ్నిచేత కాల్చివేసారు (30:1-3).

దావీదుకూడ వారితోకూడ యుద్ధమునకు వెళ్ళినవారు తిరిగివచ్చి, ఈ సంఘటనను చూసి, తమకు ఈ పరిస్థితి ఏర్పడినందుకు తమ నాయకుడు దావీదే కారణం అని, దావీదును రాళ్లతో కొట్టి చంపుటకు నిర్ణయించారు. అటువంటి మరణకరమైన అంచుమీదనుండి, దావీదు, తనయొక్క బలమును నమ్ముకొనలేదు, తనవద్ద ఉన్నవారివద్ద ఆలోచనను

అడుగలేదు, బదులు ఆయన ప్రభువును చూసి (30:8) రెండు ప్రశ్నలను అడిగారు. ప్రభువుయొక్క సలహాచొప్పున బయలుదేరారు. ఆ యుద్ధములో అమలేకీయులను జయించి, తాము కోల్పోయినదానిలో ఒకటికూడా తక్కువకాకుండా అన్నింటిని పొందుకొన్నాడు.

1 రాజులు. 14:10లో, ఫిలిష్తీయులకు విరోధముగా పోయేదమా, వారిని నా చేతిలో అప్పగించుదువా అని దావీదు దేవుడిని అడిగినప్పుడు, ప్రభువు: వెళ్ళు, వారిని అప్పగించెదను అన్నారు. ప్రభువుయొక్క వాక్యమునుబట్టి వెళ్లినందువల్ల, 1 రాజులు 14:11వ వాక్యములో, 'మంచినీళ్లు పొర్లిపారుచున్నదానివలె, దేవుడు నా చేతిలో శత్రువులను వెళ్లగొట్టెను' అను దావీదు చెప్పుచున్నారు.

పిల్లలారా! ఈ యవ్వన వయస్సులో మీరు కూడ, నేను ఏమి చదువవలెను? ఏమి చేయవ్వలెను? ఈ ఉద్యోగమునకు దరఖాస్తుచేసెదనా? ఈ వధువు లేదా వరుడు తగినవారా? అని సమాధానము చెప్పే ప్రభువు వద్ద విచారణచేసి చూడండి! రాజైనటువంటి దావీదుకు సలహాలందించే, విజయమును పొందుకొనజేసిన దేవుడు మీకు కూడ సలహాను అనుగ్రహించి జయము పొందుకొనినవారివలె జీవించునట్లు చేయును.

## ప్రేమించే స్వభావము!

దావీదు అభిషేకము చేయబడి, సౌలుయొక్క కోటలోనికి ఎప్పుడు వచ్చారో, అప్పటినుండి సౌలు దావీదు మీద ఈర్ష్యకలిగి (1 సమూయేలు 18:9) ఆయనను ఎలాగైన చంపివేయవలెనని ఆలోచనచేస్తుండేవాడు (1 సమూయేలు. 18:11; 19:10; 20:31). సౌలుకు బయపడి దావీదు, అడవులలోను, గుహలలోను, కొండలలోను ప్రాణమునకు బయపడి దాగుకొని జీవించాడు. మరణమునకు నాకు ఒక్క అడుగుమాత్రమే దూరము ఉండినది (1 సమూయేలు 20:3) అని దావీదు చెప్పుచున్నాడు.

ఇటువంటి పరిస్థితిలో తనను చంపుటకు తరిమే రాజైనటువంటి సౌలును, రెండు సార్లు అడవిలోనే చంపివేయుటకు (1 సమూయేలు 24:4; 26:9) మంచి అవకాశము దావీదుకు లభించింది. కాని దావీదు సౌలును చంపకుండా, ఆయన దేవునిద్వారా అభిషేకము చేయబడిన నా ప్రభువు అని చెప్పి, నా తండ్రి (1 సమూయేలు 24:11) అని పిలిచి తన ప్రేమను తెలియజేయుచున్నాడు.

అదేవిధంగా, గొఱ్ఱెలను మేపుటకు తనను పంపిన తన తండ్రిని, తల్లిని తనతో ఉంచుకొని కాపాడారు (1 సమూయేలు 22:3). ఇటువంటి మంచిస్వభావములే, రాజైనటువంటి దావీదుయొక్క జీవితములో విజయముగానున్నది. దినవృత్తాంతముల లేఖనములను చదివి చూడండి! ప్రభువుకు ప్రియమైనటువంటి రాజులు, తన తండ్రైనటువంటి దావీదువలె, యథార్థమార్గములోనడుచుకొన్నారు అని లిఖించబడియున్నది. అన్నింటికి పైగా మన ప్రభువే, దావీదు కుమారుడు అని పిలువబడ్డాడు.

**ప్రియమైన యవ్వనస్థులారా! మిమ్ములను ద్వేషించెవారిని ప్రేమించుటకు నేర్చుకొనండి, కీడును మంచిచేత జయించండి (రోమా 12:21). మీ జీవితము దావీదు పొలనవలె విజయపథములో జీవించండి.**


యేసు విడిపించుచున్నాడు ప్రపంచ ఉజ్జీవ ప్రార్థన కేంద్రము!

హైదరాబాద్ లో
World Revival Prayer Centre
No. 6-3-1090/C/4, Rajbhavan Road, Somajiguda, Hyderabad - 500 082.
Ph: 040-4202 4222 / 81060 72222 / 73309 72020

చిత్తూరులో
World Revival Prayer Centre
D.No. 2-1016, 1st Floor, Kamlambal Street, Readspet, Konga Reddy Palli, Chittoor, A.P., Pin-517001.
Ph: 94877 34603.

Timing: 9:00 A.M. to 7:00 P.M.



దేశం కొరకు ప్రార్థన చేయండి, అప్పుడు ప్రభువు మీ దుఃఖమును సంతోషముగా మార్చును.
మిమ్మును ప్రేమతో పిలుచుచున్నవారు, సహో. మోహన్ సి లాజరస్

# ప్రార్థించే హస్తముతో

అక్టోబరు 2023

1. ఇండియాలో గల సుమారు 21 లక్షలమంది పోలీసులు భద్రతకొరకు, స్వస్థతకొరకు ప్రార్థించండి.

2. ఇండియాలో పనిచేయు సుమారు 2 లక్షలకు అధికమైన మహిళా అధికారులు పైన దేవుని పాలన కలుగునట్లు ప్రార్థించండి.

3. ఇండియాలో జరుగుచున్నటువంటి, సుమారు 16,855 పోలీసు కార్యాలయాలు సరైన పద్ధతిలో పనిచేయుటకు ప్రార్థించండి.

4. రక్షణశాఖలో ఉండే భర్తీలు సరైన వ్యక్తులద్వారా నింపబడునట్లు ప్రార్థించండి.

5. మహిళా అధికారులకు ఎక్కువసమయము పనులు చేసినప్పుడు, అత్యవసరమైన పనులు పూర్తి చేయబడునట్లు ప్రార్థించండి.

6. ఇండియాలో ఉండే మొత్తము పోలీసులలో 10.30% మంది మహిళా పోలీసులుగా పనిచేస్తున్నారు. వీరికి ప్రభువు మంచి జ్ఞానము అనుగ్రహించి, ఆ శాఖలో వారిని బాగ వృద్ధి చెందునట్లు ప్రార్థించండి.

7. మానసిక ఒత్తిడి, కుటుంబ పరిస్థితులు, ఎక్కువ పనిభారము వంటి కారణముల నిమిత్తము పోలీసులు ఆత్మహత్య చేయుచున్నారు. ఆత్మహత్యల యొక్క ఆత్మ నిర్బంధించబడునట్లు ప్రార్థించండి.







8. గడచిన మూడు సంవత్సరాలలో 436 మధ్య సైనికదళము పోలీసువారు ఆత్మహత్య చేసుకున్నారు. ఇంకా ఎవరు ఆత్మహత్యచేసుకొనకుండునట్లు శ్రద్ధగా ప్రార్థించండి.

9. కొండచరియలు విరిపడుటద్వారా మన దేశములో కలిగే ఎక్కుఅ ప్రాణనష్టములు, ప్రభావములు నిరోధించబడునట్లు ప్రార్థించండి.

10. చాలా స్థలములలో అడవిలో కార్చిచ్చు అధికమై ప్రభావముచుపించునవి నిరోధించబడునట్లు ప్రార్థించండి.

11. సుమారు 70% విశ్వాసులను కలిగిన భారతీయ వ్యవసాయ రంగంలో మార్పు ఏర్పడునట్లు ప్రార్థించండి.

12. చిన్న వ్యాపారము చేసే ప్రజలకు వృత్తి బాధించబడకుండునట్లు ప్రార్థించండి.

13. ఉద్యోగము వేచియుండే ప్రతిఒక్కరు ఉద్యోగవకాశములు దొరుకునట్లు ప్రార్థించండి.

14. స్వలింగసంపర్కం అనబడే సొదొమగొమొఱ్ఱా పాపము మన దేశమునుండి పారద్రోలబడునట్లు. ఈ పాపమునకు బానిసగాఉండే ప్రతిఒక్కరు మారుమనస్సుపొందునట్లు ప్రార్థించండి.

15. స్వలింగసంపర్కమునకు అనుమతినన్రుగ్రహించే దేశములను, దేశ అధికారులను దేవుడు ముట్టునట్లు ప్రార్థించండి

16. ఇండియాలో గల మైనర్ల రక్షణకొరకు భద్రతకొరకు ప్రార్థించండి.

17. ఇండియాలో ఎక్కువగుచున్న జువెనైల్ నేరములు నిరోధించబడునట్లు ప్రార్థించబడునట్లు.

18. నేరములలో పాలుపంచుకొనేవారిలో 76% మంది 16 సంవత్సరములు మొదలుకొని 18 వయస్సుకు చిన్నవారే. వీరివెనుక ఉండే వ్యవహరించే దురాత్మలు నిర్బంధించబడునట్లు ప్రార్థించండి.

19. ఇండియాలో అంతర్జాలములను ఉపయోగించే సుమారు 69 కోట్లమంది, దానిని తప్పుడుపనికి ఉపయోగించకుండా ప్రార్థించండి.

20. సామాజిక మాధ్యమసైట్లు సుమారు 46 కోట్ల మంది ఉపయోగించుచున్నారు. ఉపయోగించే ప్రతిఒక్కరు జ్ఞానముగా తమ అవసరతలకొరకు మాత్రమే ఉపయోగించునట్లు ప్రార్థించండి.

21. ఒకరోజుకి 2 నుండి 6 గంటలసేపువరకు సామాజిక మాధ్యమసైట్లు ఉపయోగించేవారు చాలామంది. వీరు మారుమనస్సు పొందునట్లు ప్రార్థించండి.

22. ఇండియాలో, గడచిన సంవత్సరముకన్నా ఈ సంవత్సరము 18% హెచ్చించబడియున్న ఈ పరిస్థితిలో నేరములు నిరోధించబడునట్లు ప్రార్థించండి.

23. అసభ్యకరమైన చాయాచిత్రాలు, వీడియోలు మరియు వార్తలను పంపేవాటివలె నేరములు సామాజికమాధ్యమాల ద్వారా జరుగుట నిరోధించబడునట్లు ప్రార్థించండి.

24. సామాజికమాధ్యమాలకు బానిసగామారి మానసికంగాను, శారీరకంగా, ప్రభావితంచేయబడియున్న యవ్వనస్థులు విడుదలపొందుకొనునట్లు ప్రార్థించండి.






25. సామాజిక మాధ్యమాలలో యవ్వనస్థులను బానిసగామార్చియున్న సాతాను క్రియలు నశించబడునట్లు ప్రార్థించండి.

26. సామాజిక మాధ్యమాలలో 15 సంవత్సరాలు మొదలుకొని 35 వయసు వరకు గల యవ్వనస్థులు ఎక్కువ ఉపయోగించుచున్నారు. వారు మారుమనస్సుపొందుకొనునట్లు ప్రార్థించండి.

27. మన దేశములో గల సంఘ విశ్వాసులు మరియు బోధకుల మధ్యలో ఉజ్జీవము కలుగునట్లు ప్రార్థించండి.

28. ఇండియాలోగల అన్ని సంఘాలుకూడా సువార్తను ప్రకటించే సంఘాలుగా మారుటకు ప్రార్థించండి.

29. తప్పుడు బోధనలను సంఘాలలో తీసుకొనివచ్చుటకు కారణమైన సాతానుయొక్క క్రియలు నశించబడునట్లు ప్రార్థించండి.

30. సంఘము మరియు పరిచర్యలకు వ్యతిరేకముగా క్రియ చేయుటకు యత్నించే సాతాను క్రియలు సంపూర్ణముగా నశించునట్లు ప్రార్థించండి.

31. ఉజ్జీవ అగ్ని, యవ్వనస్థులు మరియు చిన్నవారి మీద కురియునట్లు, యవ్వనస్థులకు, చిన్నవారికి ఉజ్జీవ అగ్నిని వ్యాపింపజేసేవారికి మారునట్లు ప్రార్థించండి.

**ప్రతిరోజు ఒక నిమిషము తీసుకొని ఆయా తేదీలలో ఇవ్వబడిన ప్రార్థనవిన్నపమును పూర్ణమనస్సుతో ప్రభువును ప్రార్థించండి!**



# Coffee with పాత్రికేయుడు

## యెఫ్తాయొక్క కుమార్తె

ఎలాగైతే సంవత్సరప్రారంభములో గ్రంథములో పది అధ్యాయములు చదువుతామో, ఒక గంటసేపు ప్రార్థిస్తాను, స్నేహితులతో ఊర్లవెంబటి తిరుగను అని చాలా మ్రొక్కుబడులను చాలామంది చేసేది ఉంది. కాని ఒక వారం కూడ చేసిన మ్రొక్కుబడిని ఆచరించుటలేదు అని చెప్పేవారు ఉన్నారు. వీరికంతా అతిపెద్ద సవాళ్లుగా, తాను కనిన ఒకే కుమార్తె నిమిత్తము సర్వాంగదహనబలిగా అర్పించిన యెఫ్తా అనే తండ్రిని, ఆయనకు పూర్తి సహకారాన్ని అందించిన యెఫ్తాయొక్క కుమార్తెని గురించి న్యాయాధిపతులు 11వ అధ్యాయములో చూడవచ్చును. వీరితోకూడిన సంభాషణను కల్పిత భాగమును క్రింద చూద్దాము.

**పాత్రికేయుడు:** వందనాలు సహోదరి!

**యెఫ్తా.కు:** వందనాలు.

**పాత్రికేయుడు:** మిమ్మల్ని గురించి వివరములను చెప్పండి.

**యెఫ్తా.కు:** నా తండ్రిగారిపేరు యెఫ్తా. నేను నా తండ్రిగారికి ఒకే కుమార్తె, నా సహోదరుడో, సహోదరియో లేదు. నాకు తంబురను వాయించుటలోను నాట్యమాడుటలోను చాలా ప్రవృతి ఉంది. అన్నింటికి పైగా ప్రభువుకు బయపడే బయము నావద్ద కలదు.

**పాత్రికేయుడు:** మీ తండ్రిగారి పేరుమీదనే మీరు తెలియపరచబడినందువలన మీ తండ్రిని గురించి కొంచెం వివరము చెప్పండి.

**యెఫ్తా.కు:** నా తండ్రిగారైనటువంటి యెఫ్తా బలాఢ్యుడు ఇశ్రాయేలుయొక్క పదవ న్యాయాధిపతిగా ఉండినవాడు. యుద్ధ వీరుడు, దైవభక్తి కలవాడు, నా తండ్రిగారి నాన్నగారు పేరు గిలాదు. నా తండ్రిగారు తనయొక్క హ్రస్వ తోబుట్టువులతో (Half Siblings) తృణీకరించబడి త్రోసివేయబడ్డాడు. అందువల్ల మేము టోబు దేశమున నివసించుచువచ్చాము. ఆజ్ఞజారీచేయడంలో తనకు నష్టము వచ్చినను తప్పనివాడు. తన కార్యమంతటిలోను ప్రభువుయొక్క సమక్షంలో చెప్పుకొనే అలవాటును కలవాడు. మూడు సంవత్సరములో ఇశ్రాయేలుయొక్క చరిత్రను బాగా తెలుసుకొని యున్నవాడు.

**పాత్రికేయుడు:** మీ తండ్రిగారు చేసిన మ్రొక్కుబడి ఏమిటి? ఎందువలన ఆ విధంగా చేశారు?

**యెప్తా.కు:** ఇశ్రాయేలు పెద్దలు నా తండ్రిగారైన యెప్తావద్దకు వచ్చి, మాతో కూడ వచ్చి అమ్మోనీయులతో యుద్ధము చేసి గిల్యాదు కుటుంబికులైన మిమ్మల్ని నాయకులుగా ఉండుటకు అడిగారు. మా తండ్రిగారు అమ్మోనీయులతో వెంటనే యుద్ధమునకు వెళ్లకుండా చాలా సార్లు దూతలను పంపి, యుద్ధముద్వారా కలిగే ప్రాణనష్టమును, ఆస్తి నష్టమును ఎత్తి చూపి ఆపుటకు ప్రయత్నించాడు. కాని అమ్మోనీయుల రాజు దానిని చెవిలోవేసుకోలేదు. తరువాత ప్రభువుకు ఒక మ్రొక్కుబడిని చేశారు. ఆ విధంగా అదేమనగా దేవుడు అమ్మోనీయులను తన చేతిలోనికి అప్పగించినట్లయితే, ఆయన (యెప్తా) సమాధానముతో ఇంటికి తిరుగునప్పుడు, వాకిలినుండి మొదటగా ఎదుర్కొనుటకు వచ్చుదానిని ప్రభువుకు సర్వాంగ దహనబలిగా చెల్లిస్తాను అనునదే ఆ మ్రొక్కుబడి.



**పాత్రికేయుడు:** మ్రొక్కుబడిని గురించి తెలుసుకొనినవెంటనే మీరు ఎలా గ్రహించారు?

**యెప్తా.కు:** నేను నా తండ్రిగారి విజయవార్తను తెలుసుకొనిన వెంటనే చాలా సంతోషించాను. నా చెలికత్తెలు మరియు మా ఇంట్లో పనివాళ్ళు అందరితో కలిసి మా తండ్రిగారిని ఆహ్వానించునట్లు తంబురను వాయించుకుని నాట్యమాడుచు వచ్చాను. నా సంతోషమును చూసి నా తండ్రిగారు చాలా సంతోషిస్తారు అని ఎదురుచూశాను. కాని నన్ను చూసినవెంటనే, తన వస్త్రములను చింపుకొని “నీవు ఎందుకు ఎదురుగా వచ్చావు?” అని నా తండ్రిగారు విలపించినది నా హృదయమును బాగ కలతచెందినది. తరువాత నా తండ్రిగారు తాను చేసిన మ్రొక్కుబడిని నాకు వివరించారు. మొదట షాకింగ్గాను బయముగాను ఉన్నింది. “ఒకడు మాట తప్పనివాడైతే అతడు సంపూర్ణ పురుషుడు; మ్రొక్కుబడిని చేసిన తరువాత ఆలోచించుట మనుష్యుని హానిని రప్పిస్తుంది” వంటి మాటలను నన్ను ఆలోచనకు గురిచేసింది. నా తండ్రిగారి మ్రొక్కుబడిని చేసినది ఒక సాధారణమైన వ్యక్తితోకాదు, ఆకాశమును భూమిని సృష్టించిన శర్వశక్తిమంతుడైనటువంటి దేవునితో అయినందువలన, దానిని ఖచ్చితంగా చేసితీరాలి. కాబట్టి నేను నా తండ్రిగారివద్ద, ఆయన చేసిన మ్రొక్కుబడిని గురించి చింతించకండి అని, దానిని మనసుమారకుండా నెరవేర్చవలెనని వేడుకొన్నాను.

**పాత్రికేయుడు:** అంటే ఆ మ్రొక్కుబడిని వెంటనే ఆ రోజే నెరవేర్చబడిందా? మీకు చివరి కోరిక అంటూ ఏమి లేదా?

**యెప్తా.కు:** ఉండినది, ఇటువంటి విషయాన్ని కొంచెము కూడ ఎదురుచూడని నేను నా తండ్రివద్ద ఒక కోరికను తెలియజేశాను. ‘నేను నా చెలికత్తెలు కొండలమీదికి వెళ్లి మా కన్యాత్వమును తలంచి దుఃఖమును సలుపుటకు రెండునెలల సమయమును గడువుగా అడగవలెను’ అని అడిగాను. ఆయన కూడ ‘వెళ్లి రా’ అని పంపారు. రెండు నెలలు గడిపిన నేను నా తండ్రిగారివద్దకు ఆయన తన మ్రొక్కుబడిని నెరవేర్చమని చెప్పాను.

**పాత్రికేయుడు:** సభాష్, అద్భుతమైన కుమార్తెవు! మీ వంటి కుమార్తెను కలిగియుండుట మీ తండ్రిగారికి ఇచ్చిపెట్టియుండాలి. గ్రంథములో ఒక సారి వ్రాయబడియున్న ప్రతివాక్యమునకు మనము అలాగే లోబడుటకే ప్రభువు కోరుచున్నాడు. అలాగుండునప్పుడు, ‘మీ తండ్రిగారిని మీ తల్లిగారిని సన్మానించుము’ అని వాక్యము (నిర్గమ 20:12; ద్వితీయో.5:16; మత్తయి. 15:4; మత్తయి. 19:19; మార్కు 7:10, 10:19; లూకా 18:20; ఎఫెసీయులకు. 6:3) ఎనిమిది సార్లు వ్రాయబడియున్నది. దీని ద్వారా ఈ ఆజ్ఞ యొక్క ముఖ్యత్వమును, ఎంత తీవ్రముగా మనము దీనిని గైకొనవలెను అని దేవుని ఇష్టమును మనవల్ల గ్రహించనవుతుంది. ప్రియమైన సహోదరి! మీతో కూడ ఈ సంభాషణను మా యవ్వనస్థులకు మిక్కిలి ఉపయోగకరమైనదిగా ఉంటుంది అని విశ్వసించుచున్నాము. కృతజ్ఞతలు!

**యెప్తా.కు:** ధన్యవాదములు! నమస్కారము!



# ‘చంద్రయాన్ – 3’

కొద్దిరోజుల క్రితం ‘చంద్రయాన్-3’ అన్న పేరుమాత్రమే ఇండియా మొత్తము అందరు ఇండియన్ల నోటినుండి ఎక్కువగా ఉచ్చరించబడింది అని చెప్పినట్లయితే అది ఎక్కువకాదు. జూలై నెల 14వ తేది, భారతీయ అంతరిక్ష పరిశోదన కేంద్రమునుండి చంద్రునిపైకి పంపబడిన చంద్రయాన్-3 రాకెట్, సుమారు 1 నెల పాటు ప్రయాణముతరువాత, చంద్రుడిపైన ఇంతవరకు ఎవరుకుడ పాదము మోపలేని దక్షిణ ధృవములో విజయవంతముగా దిగి చరిత్ర సృష్టించింది.

కాని ఈ విజయము సులభంగా దొరకలేదు, ఇంతకు ముందు ఇండియా శాస్త్రజ్ఞులద్వారా ప్రయోగించబడిన చంద్రయాన్-2 రాకెట్ట్, చంద్రుడిపైన గుద్దుకొని ప్రేలడంతో భారీ ఏమార్పును, ఓటమిని కలిగించింది. కాని ఈ ఓటమిని చూసి శాస్త్రజ్ఞులు కృంగిపోలేదు. దీని గురించి చంద్రయాన్-2లో ప్రాజెక్టు నిర్వాహకుడు కె.శివన్ గారు మాట్లాడినప్పుడు, చంద్రయాన్-2 పడిపోయి నుజ్జయిపోయిన ఆ రోజె, మేము మా పొరపాట్లను పరిశీలించి తెలుసుక్కొని, చంద్రయాన్-3 కొరకైన పనిని ప్రారంభించేశాము. ఎందుకనగా, గడచిన ఓటములనుండి మేము నేర్చుకొనినదానినుండి, చంద్రయాన్-3ని నిర్మించి, కొన్ని మార్పులను చేసి పంపాము అని చెప్పారు. ప్రస్తుతం ఈ ‘విక్రమ్ ల్యాండర్’ మరియు ‘ప్రజ్ఞాన్ రోవర్’ చంద్రుడిపైన పరిశోధనలను చేస్తూ చంద్రుడిని గురించి అనేక సమాచారములను మనకు అందించుచున్నది.

ఈరోజు చాలామంది యవ్వనస్థులు తమయొక్క ఆత్మీయ జీవితములో, ప్రార్థన జీవితములో ఓటమి మరియు పరిశుద్ధముగా జీవించడములో ఓటమి అని చాలా ఓటములను చవిచూసి ఇకమీదట నావల్ల దేవునికొరకు లేచి ప్రకాశించలేను అనే స్థాయికి వచ్చేశారు. ఈ రోజు మీరు కూడ ఇటువంటి కొన్ని ఓటములను చూసి కృంగిపోయి, ఉన్నారా? చింతించకండి! సోలిపోకండి! మీరు చేయవలసినదంతా మీ ఓటమికొరకైన కారణమును, చేసిన తప్పులను తెలుసుకొని, పరీక్షించి తెలుసుకొని దానిని సరి చేయువారైనట్లయితే మనయొక్క ఆత్మీయ జీవితములో, ప్రార్థన జీవితములో మరియు పరిశుద్ధతలో పెద్ద విజయమును నిశ్చయముగా చూడవచ్చును.

14 రోజులు మాత్రమే సమయ పరిమాణం కలిగిన ‘విక్రమ్ ల్యాండర్కి’ ‘ప్రజ్ఞాన్ రోవర్కి’ ఇంత పెద్ద ఎదురుచూపును, ప్రపంచమే తిరిగిచూసే స్థాయికి పెద్ద ప్రణాళికలను, ఉద్దేశములను శాస్త్రజ్ఞులు అందుకు సిద్ధపరచబడియున్నారు, ఆకాశమును, భూమిని సృష్టించిన ఆయన యొక్క నామము మహిమపరచబడుటకు ఎన్నుకొనబడిన మనకు పెద్ద ప్రణాళికలు, ఉద్దేశములను కలిగియుండును అనునది ఆలోచించి చూడండి! కాబట్టి ఇప్పుడు మీకు కనబడే జీవితమును ముగింపుగా తలంచకుండా, నూతన ప్రారంభముకొరకు అవకాశముగా ఎంచి మిమ్ములను అప్పగించుకొనువారైతే రాబోయే ఉజ్జీవములో క్రొత్త పరుగు మీకొరకు వేచియున్నది.

“సీయోనూ, లెమ్ము లెమ్ము, నీ బలము ధరించుకొనుము...... ధూళి దులుపుకొనుము యెరూషలేమా, లేచి కూర్చుండుము .........” (యెషయా 52:1,2).